జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

**నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?**

మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన న్యూస్ ఈజ్ రైట్

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది

అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:

సెల్ : 8886022523, 9000621111,9848725373

సంపుటి 16 సంచిక 83 విశాఖపట్నం | బుధవారం 15 నవంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

## నేటి నుంచి ఏపిలో ప్రయోగాత్మకంగా కులగణన సేకరణ




అమరావతి : రేపటి నుంచి ఏపీలో కులగణన ప్రక్రియ ప్రారంభమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐదు ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా ఈ కులగణన ప్రక్రియను మొదలుపెట్టబోతున్నారు. గ్రామ, వార్డు సచివాలయసిబ్బంది, వాలంటీర్ల ద్వారా ఇంటింటికి వెళ్లి డేటా సేకరిస్తారు. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన యాప్ ను కూడా తీసుకొచ్చింది. సేకరించిన డాటా మొత్తాన్ని డిజిటల్ పద్ధతిలో యాప్ లోనే అప్లోడ్ చేస్తారు.ఇక ఈ కులగణన ప్రక్రియ రేపు మూడు గ్రామ సచివాలయాలు, రెండు వార్డు సచివాలయాల పరిధిలో ప్రారంభం అవుతుంది. ఈ కులగణన ప్రక్రియను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించనున్నారు. రెండు రోజులపాటు ప్రయోగాత్మకంగా ఈ ప్రక్రియ జరగనుంది. ఈనెల 22 వరకు కులగణన ప్రక్రియపై శిక్షణ ఉంటుంది. కులగణనపై ఐదు పట్టణాల్లో ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తారు. రేపటి నుంచి జిల్లా స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాలు కూడా జరుగుతాయి. దీనికి సంబంధించి ప్రాంతీయ సదస్సులను ఈ నెల 17న రాజమండ్రి కర్నూలులో నిర్వహిస్తారు. వీటితోపాటు ఈనెల 20వ తారీకున విశాఖపట్నం, విజయవాడలో, 24వ తేదీన తిరుపతిలో నిర్వహించనున్నారు.

## మరోసారి టీడీపీ ఆఫీస్‌కు సీఐడీ నోటీసులు...

అమరావతి: టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు సీఐడీ నోటీసులు జారీ చేసింది. పార్టీ ఖాతాల వివరాలు అందజేయాలంటూ సీఐడీ నోటీసుల్లో పేర్కొంది. మంగళవారం టీడీపీ కార్యాలయానికి సీఐడీ కానిస్టేబుల్ వచ్చి.. కార్యాలయ కార్యదర్శి అశోక్ బాబుకు నోటీసులు ఇచ్చి వెళ్లారు. ఈనెల 18లోగా వివరాలు ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. స్కిల్ కేసుకు సంబంధించి పార్టీ ఖాతాలోకి వచ్చిన విరాళాలకు సంబంధించిన వివరాలు కావాలంటూ సీఐడీ నోటీసుల్లో కోరింది. కాగా.. ఇప్పటికే పార్టీ కార్యాలయానికి సీఐడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే పార్టీకి సంబంధించి విరాళాలను అడగడాన్ని అభ్యంతరం వ్యక్తం చేస్తూ టీడీపీ హైకోర్టును ఆశ్రయించింది. సీఐడీ అధికారులు వేధిస్తున్నారంటూ హైకోర్టులో టీడీపీ పిటిషన్ వేసింది. ప్రస్తుతం ఈ పిటిషన్ విచారణలో దశలో ఉండగానే సీఐడీ మరోసారి టీడీపీ కేంద్ర కార్యాలయానికి నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఈ నోటీసులపై న్యాయనిపులతో సంప్రదించి ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై టీడీపీ నేతలు యోచినట్లు తెలుస్తోంది.

# పిల్లలకు ఇచ్చే గొప్ప ఆస్తి చదువే: జగన్



అమరావతి: పిల్లలకు ఇచ్చే గొప్ప ఆస్తి చదువేనని.. అందుకే ప్రపంచస్థాయి విద్యకు ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద పీట వేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ట్విట్టర్ (ఎక్స్) ద్వారా బాలబాలికలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన.. దేశ తొలి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఘన నివాళులూ అర్పించారు.''మనం మన పిల్లలకు ఇచ్చే గొప్ప ఆస్తి చదువు. ఆ దిశగా అడుగులు వేస్తూ, ప్రపంచస్థాయి విద్యకు పెద్దపీట వేస్తూ.. ఇంగ్లీష్ మీడియం బోధనను తీసుకువచ్చాం.

మన పిల్లలు జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యత పెంచాం. అంగన్‌వాడీల నుంచి కాలేజీల వరకు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చాం'' అని సందేశంలో సీఎం జగన్ తెలియజేశారు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయనకి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపిన సీఎం జగన్.. రాష్ట్రంలోని బాలబాలికలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు వరికపుడిశెల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్న జగన్



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేడు పల్నాడు జిల్లా మాచర్లలో పర్యటించనున్నారు. అక్కడ వరికపుడిశెల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. రేపు ఉదయం 9.45 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి మాచర్ల చేరుకుంటారు. అక్కడ చెన్నకేశవ కాలనీ ఎదురుగా ఏర్పాటు చేసిన బహిరంగ సభా స్థలి వద్ద ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని, అనంతరం సభలో ప్రసంగించి తిరిగి మధ్యాహ్నం తాడేపల్లికి చేరుకుంటారు.పులుల అభయారణ్యం (టైగర్ ఫారెస్ట్)లో వరికపుడిశెల ఎత్తిపోతల, పైపులైన్ పనులు చేపట్టేందుకు అనుమతి ఇవ్వాలంటూ సీఎం వైఎస్ జగన్ చేసిన విజ్ఞప్తికి కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ అంగీకరించింది. దీంతో వరికపుడిశెల ఎత్తిపోతల తొలి దశ పనులను రూ.340.26 కోట్లతో చేపట్టేందుకు మాచర్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. తొలి దశ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి.. అధునాతన పైప్డ్ ఇరిగేషన్(పూర్తిగా పైపులైన్ల ద్వారా) పద్ధతిలో 24,900 ఎకరాలకు నీళ్లందించే దిశగా అడుగులు వేస్తున్నారు.


## గిరిజనులను ఓటు బ్యాంకుగా చూస్తున్న కాంగ్రెస్ : మోదీ



భోపాల్ : గిరిజనులను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఓటు బ్యాంకుగా పరిగణిస్తే తాము మాత్రం వారి సంక్షేమానికి పాటుపడతామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని జబువ జిల్లాలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రధాని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో గిరిజన జిల్లాల్లో వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తామని, కేజీ నుంచి పీజీ వరకూ బాలికలకు ఉచిత విద్య అందిస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ నేతలు మధ్యప్రదేశ్‌లో తమ పిల్లల భవిష్యత్ కోసం పాటుపడితే బీజేపీ గిరిజన బిడ్డల భవిష్యత్ కోసం పనిచేస్తోందని అన్నారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం తప్పదని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో కొలువుతీరినా తాను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేయడం, ప్రాజెక్టులు ముందుకు సాగకుండా అడ్డుకోవడమే పనిగా పెట్టుకుంటాయని ఆరోపించారు. దోపిడీ, అవినీతి, వేధింపులు, అసత్యాలే కాంగ్రెస్ పార్టీ ఏకైక అజెండా అని మోదీ దుయ్యబట్టారు. తనకు మూడోసారి అవకాశమిస్తే భారత్‌ను ప్రపంచంలో మూడు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఎదిగేలా చేస్తామని, ఇది మోదీ గ్యారంటీ అని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం భారత్ అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించామని, త్వరలోనే మనం మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుతామని నిపుణులు చెబుతున్నారని అన్నారు. వేగంగా ఎదుగుతున్న భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లు ఆసక్తి కనబరుస్తున్నారని చెప్పారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

**కోస్తాంధ్రలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం: వాతావరణశాఖ**



అమరావతి: అగ్నేయ బంగాళాఖాతంలో అండమాన్ నికోబార్ పరిసర ప్రాంతాల్లో అల్పపీడన ప్రాంతం ఏర్పడింది. క్రమంగా ఇది వాయువ్యదిశగా కదులుతూ పశ్చిమ బంగాళాఖాతంలో బుధవారానికి వాయుగుండంగా మారే సూచనలు కనిపిస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. 16వ తేదీ నాటికి తీవ్రవాయుగుండంగా మారి కోస్తాంధ్ర తీరానికి దగ్గరగా వచ్చే అవకాశముందని పేర్కొంది. తదుపరి దిశమార్చుకుని 17న ఒడిశా తీరంవైపు తీవ్రవాయుగుండం కదిలే సూచనలు ఉన్నాయని పేర్కొంది. దీని ప్రభావంతో ఈనెల 15, 16 తేదీల్లో కోస్తాంధ్ర, ఒడిశా తీర ప్రాంతాల్లో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. కోస్తాంధ్ర తీరంలో మత్స్యకారులెవరూ చేపల వేటకు వెళ్లద్దని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## ఎర్ర చందనం పెంపకం, ఎగుమతులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ: ఎర్ర చందనం పెంపకం, ఎగుమతులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాదాపు గత 20 ఏళ్లుగా ఎర్రచందనం పెంపకం, ఎగుమతులపై కొనసాగుతున్న నిషేధాన్ని కేంద్రం ఎత్తేసింది. వాణిజ్యపరమైన ఆంక్షలు, ఎగుమతులపై నిషేధంతో ఎర్రచందనం అక్రమ రవాణా పెరిగిపోయింది. ఈ ఎర్ర చందనం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రయత్నించి పోలీసులు, ఫారెస్ట్ అధికారులు ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు కొంతమంది ఎర్రచందనాన్ని అక్రమంగా పండించి, ఎగుమతులు చేసుకుని కోట్లు గడించారు. 2004లో కేంద్ర ప్రభుత్వం ఎర్ర చందనాన్ని సంక్లిష్ట వాణిజ్య ప్రక్రియ సమీక్ష పరిధిలోకి తెచ్చింది. దాంతో ఎర్ర చందనం పెంపకం, ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడింది. ఎన్నో అనుమతులు తీసుకుంటే తప్ప చట్టబద్ధంగా ఎర్ర చందనాన్ని పండించేందుకు కానీ, ఎగుమతి చేసేందుకు కానీ అవకాశం లేకుండా పోయింది. దాంతో అప్పటివరకు ఎర్ర చందనం పండిస్తున్న రైతులు నష్టపోయారు.

(మిగతా 2లో..)

# ఆసుపత్రి కాంపౌండ్‌లోనే వందలాది మంది ఖననం



గాజా : గాజా నగరంలో అతిపెద్ద ఆసుపత్రి అల్ షిఫాపై ఇజ్రాయెల్ నిరంతరం దాడులు కొనసాగిస్తూనే ఉంది. మూడు రోజుల్లో ఆరుగురు నవజాత శిశువులతో సహా 32 మంది రోగులు ఇక్కడ మరణించారు. దాడి కారణంగా దాదాపు వంద మంది మృతదేహాలను ఆసుపత్రి సిబ్బంది పూడ్చి పెట్టలేకపోయారని గాజా ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. ఈ ఆసుపత్రిలో నీరు లేదు. కరెంటు లేదు అని ఆ ఆసుపత్రి చీఫ్ మొహమ్మద్ అబు సాల్మియా తెలిపారు. గాజాలోని 35 ఆసుపత్రుల్లో 23 పూర్తిగా మూతపడ్డాయి. అనేక ఆసుపత్రులలో, ఆరోగ్య కార్యకర్తలు మరియు రోగులను ఇజ్రాయెల్ సైన్యం లోపలికి మరియు బయటికి అనుమతించడం లేదని గాజా ఆరోగ్యమంత్రిత్వశాఖ నివేదించింది. గాజా నగరానికి పశ్చిమాన ఉన్న అల్-రిమాల్, తాల్ అల్-హవా, అల్-తుఫా, షేక్ అజ్లిన్ పరిసరాలు, బీచ్ శరణార్థి శిబిరంపై బాంబు దాడి జరిగింది. ఆర్మీ ట్యాంకులు ఉంచినందున అంబులెన్స్‌లు అక్కడికి చేరుకోలేవు. నుసెరత్ శరణార్థుల శిబిరంపై జరిగిన దాడిలో ఏడుగురు చనిపోయారు. ఐక్యరాజ్యసమితి పాఠశాలపై కూడా దాడి జరిగింది. గాజాలో ఇప్పటి వరకు 11,360 మందికి పైగా మరణించినట్లు సమాచారం. అయితే కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినడంతో కచ్చితమైన సమాచారం లభించడం లేదు.అల్ షిఫా హాస్పిటల్ సామూహిక సమాధిగా మారిందని మంగళవారం ఆ ఆసుపత్రి చీఫ్ మొహమ్మద్ అబు సాల్మియా ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమందికి ప్రాణాలు పోయాల్సిన ఆసుపత్రి ఇజ్రాయెల్ సైన్యం దిగ్బంధించడం వల్ల నేడు సమాధిగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులతో సహా దాదాపు 179 మందిని ఈ ఆసుపత్రి కాంపౌండ్‌లోనే ఖననం చేసినట్లు మంగళవారం ఆయన తెలిపారు. వైద్య సౌకర్యాల లేమితో వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా అబు సాల్మియా మాట్లాడుతూ.. 'ఈ ఆసుపత్రిలో చనిపోయిన వారిని ఈ ఆసుపత్రి కాంపౌండ్‌లోనే సామూహికంగా ఖననం చేయాల్సి వచ్చింది. ఆసుపత్రిలో ఇంధన సరఫరా ఆగిపోవడంతో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లోని ఏడుగురు శిశువులు, 29 మంది పెద్దలు చనిపోయారు. వారిని ఆసుపత్రిలోనే ఖననం చేశాము' అని అన్నారు. ఇంకా మరికొన్ని మృతదేహాలు ఆసుపత్రి కాంప్లెక్స్‌లో పడి ఉన్నాయి. ప్రస్తుతం కరెంటు లేదని ఆయన అన్నారు. ఇక ఈ ఘటనపై ఫ్రెంచ్ అంతర్జాతీయ వార్తాసంస్థ ఎఎఫ్‌పికి చెందిన జర్నలిస్టు మాట్లాడుతూ.. 'కుళ్లిన మృతదేహాల నుంచి తీవ్రమైన దుర్వాసన వస్తుంది' అని అన్నారు. ఈ ఆసుపత్రిలో ఆపరేషన్స్ చేసే వైద్యులు ఈ ఘటన అమానవీయం అని పేర్కొన్నారు. కాగా, ఈ ఆసుపత్రిలో ఆది, సోమవారాల్లో వరుసగా 39 మంది, 36 మంది శిశువులు మృతి చెందినట్లు పీడియాట్రిక్ హెడ్ డాక్టర్ మొహమ్మద్ తబాషా సోమవారం మీడియాకు తెలిపారు. రోజురోజుకి పిల్లలు చనిపోయే ప్రమాదముంది. ఒకరోజులోనో లేదా గంటల వ్యవధిలోనే చిన్నారులు మృతి చెందవచ్చు అని తబాషా అన్నారు. ఇజ్రాయెల్ సైన్యపు చర్యతో ఐక్యరాజ్య సమితి కూడా ఆందోళన వ్యక్తం చేసింది. బహుశా ఈ ఆసుపత్రిలో రోగులు, సిబ్బంది, పౌరులతో సహా దాదాపు 10 వేల మంది కంటే ఎక్కువ మంది ఆ ఆసుపత్రిలో ఉన్నారని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. అయితే ఇందులో ఉన్న వారిని అంతర్జాతీయ మానవతా రక్షణ చట్టం కింద రక్షించడం జరిగినట్లు ఐక్యరాజ్యసమితి తెలిపింది. అయితే ఆపరేషన్ రోగులను, సిబ్బందిని రక్షించాలని యుఎన్ఓ తెలిపింది.

**స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్**

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

**BENEFITS**

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 9.25% | 9.75 % |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/-* |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696
చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682
పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## చరిత్రలో నిలిచిపోయేలా బహుజన పరిరక్షణ సమితి రిలే నిరాహార దీక్షలు

**1143వ రోజుకు చేరిన దీక్షలు**




చీరాల, నవంబర్ 14, ప్రజాపాలన : సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు,బహుజన పరిరక్షణ సమితి ఉద్యమ నేత మాదిగాని గురు నాథం, రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ, చరిత్రలో నిలిచిపోయేలా,1143 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టి కొనసాగిస్తుండడం, ప్రజలకు మంచి జరగాలనే ఆలోచనతో, సంక్షేమ పాలన అందజేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి, అండగా ఉద్యమించటం, బహుజ నుల ఔన్నత్యాన్ని చాటేలా, అంబేద్కర్ ఆశయాలను ప్రతిబింబించేలా,మరో చరిత్రకు శ్రీకారం చుట్టిందని పలువురు వక్తలు అన్నారు. బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో, 1143 రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షల శిబిరాన్ని,పలువురు ప్రముఖులు సందర్శించి మద్దతు పలి కారు. రిలే నిరాహార దీక్షలలో బహుజన పరిరక్షణ సమితి ఉద్యమ నేతలు,పెద్ద సంఖ్యలో బహుజనులు పాల్గొన్నారు.

## తరగతులకు హాజరు కాకపోతే పరీక్షలు అనుమతించేది లేదు: ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర సమన్వయకర్తలు



చీరాల, నవంబర్ 14, ప్రజాపాలన : ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహించే తరగతులకు, తప్పనిసరిగా హాజరు కావాలని, అలా హాజరు కాని వారిని, పరీక్షలకు అనుమతించేది లేదని, ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర సమన్వయకర్తలు ఎం.శ్రీనివాసరావు, ఎం.నరసింహారావులు హెచ్చ రించారు. చీరాల సెయింట్ మార్క్స్ లూథరన్ ఏ.ఐ.సెంటర్ ను సందర్శించారు. ఓపెన్ స్కూల్ పరీక్ష అభ్యర్థులకు, సెంటర్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. క్లాసులకు హాజరు కాని వారిని, పరీక్షలకు అనుమతించవద్దని, జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.జె.రామారావు కి, జిల్లా సమన్వయ కర్త బి.శ్రీనివాసులు రెడ్డికి తెలియజేశామన్నారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ సొసైటీ జిల్లా సిబ్బంది సైకం శ్రీనివాస్, ఏ.ఐ. కోఆర్డినేటర్ జి.ఎజ్రా తదితరులు పాల్గొన్నారు.

## మండల సరాసరి వరి దిగుబడులపై సర్వే





ముసునూరు, నవంబర్ 14, ప్రజాపాలన ప్రతినిధి: మండల సరాసరి దిగుబడులు నిర్ణయించడానికి పంటకోత ప్రయోగాలను ప్రామాణికంగా తీసుకుంటారని మండల వ్యవసాయ అధికారి మధుమోహన్ అన్నారు. మంగళవారం గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అత్యంత ఖచ్చితత్వంతో ఈ ప్రయోగాలను చేయించాలని, అలసత్వం ప్రదర్శించారాదని హెచ్చరించారు. అనంతరం మండలంలోని చెక్కపల్లి, గోపవరం గ్రామాలలో జరిగిన పంటకోత ప్రయోగాలను ఆయన పర్యవేక్షించారు. చెక్కపల్లి గ్రామంలో 364/5 సర్వే నంబర్లలోని అంకుశ రావు, వెంకట బాబురావు ల పొలాలలో 5%ఇ%5 మీటర్ల విస్తరణలో నిర్వహించిన పంటకోత ప్రయోగంలో విత్తన వరి దిగుబడి 13.500 కే.జి లు రాగా, గోపవరంలో నిర్వహించిన ప్రయోగంలో ఎంటియూ 1224 రకం కు 20.900 కే.జి ల దిగుబడి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఎర్ర చందనం పెంపకం, ఎగుమతులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

స్మగ్లర్లు అక్రమ రవాణాలో కోట్లు గడించారు. ఇప్పుడు కేంద్రం ఎర్ర చందనం రైతులకు ఊరటనిచ్చింది. ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు స్విట్లర్లాండ్ రాజధాని జెనీవాలో జరిగిన అంతర్జాతీయ సదస్సు (కన్వెన్షన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎన్డేజర్డ్ స్పీషీస్ ఆఫ్ ఫ్లోరా అండ్ ఫౌనా) లో ఎర్ర చందనంపై ఉన్న ఆంక్షలను తొలగించాలని ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఆ మేరకు దేశంలో కూడా ఎర్ర చందనం పెంపకంతో పాటు ఎగుమతులపై ఆంక్షలను తొలగిస్తున్నట్లు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ప్రకటించారు.

# రాజ్యలక్ష్మి రొయ్యల పరిశ్రమ నిర్మాణం వెంటనే నిలుపుదల చేయాలి.. మరోతి శివ గణేష్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం మామిడాడ గ్రామం లో రెవెన్యూ సర్వేనెంబర్ లు 105/1,105/2%ూ,105/4ూ% లు గల సుమారు 25 ఎకరాల భూమిలో, 10 లక్షల మందికి త్రాగునీరు లక్ష ఎకరాలకు సాగునీరు విశాఖకు మంచినీటి అవసరాలు విశాఖ ఉక్కు పరిశ్రమకు పారిశ్రామిక అవసరాలకు నీటిని సరఫరా చేసే 24 టీఎంసీలు సామర్థ్యం కలిగిన ఏలేరు రిజర్వాయర్ కు అతిశమీపంలో నిర్మాణం చేస్తున్న రాజ్యలక్ష్మి మెరైన్ ఎక్స్పోర్ట్స్ రొయ్యల పరిశ్రమను కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ మరోతి శివ గణేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. లిఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ 24 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం (రెండు లక్షల 40 వేల ఎకరాలు స్థిరీకరణ సరిపోయే నీరు) కలిగి జగ్గంపేట, ప్రతిపాడు, పెద్దాపురం, పిఠాపురం, పాక్షికంగా తుని, కాకినాడ నియోజకవర్గాల పరిధిలో మరియు గ్రేటర్ విశాఖపట్నం ప్రాంతాలకు సంబంధించి 10 లక్షల మందికి త్రాగునీరు, లక్ష ఎకరాల వ్యవసాయ భూమి స్థిరీకరణ, విశాఖ ఉక్కు పరిశ్రమ నీటి అవసరాలను తీర్చే కాకినాడ జిల్లా పరిధిలో గల ఏలేరు రిజర్వాయర్ గరిష్ట నీటి సామర్థ్య లెవల్ కంటే సుమారు 300 అడుగుల పై భాగంలో నిర్మాణం చేస్తున్న రాజ్యలక్ష్మి మెరైన్ ఎక్స్పోర్ట్స్ రొయ్యల పరిశ్రమ నుండి వచ్చే వ్యర్థ జలాలు భూమి పొరల్లోకి ఇంకి అతి సమీపంలో ఉన్న ఏలేరు రిజర్వాయర్ లో నిల్వ ఉన్న 24 టీఎంసీల నీటిని కలుషితం చేసే అవకాశం కచ్చితంగా ఉంది అన్నారు. పారిశ్రామికవేత్తలు ప్రజలను మోసం చేయడానికి చెప్పే ఎఫ్లియంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ మరియు జీరో వాటర్ డిశ్చార్జ్ పదాలు వట్టి బూటకం అని, వాటి వల్ల ఏ విధమైన ప్రయోజనం ఉండదని కలుషితమైన జలం శుద్ధజలంగా మారే అవకాశం లేదని అన్నారు. కాబట్టి ప్రజారోగ్యానికి ఆటంకం కలిగించే, 10 లక్షల మంది మంచినీటి అవసరాలను గండి కొట్టే, మొత్తంగా ఏలేరు రిజర్వాయర్ ను నిర్వీర్యం చేసే %ఎ/ం% రాజ్యలక్ష్మి మెరైన్ ఎక్స్పోర్ట్స్ రొయ్యల పరిశ్రమ నిర్మాణమును ప్రభుత్వం వెంటనే నిలుపుదల చేయాలని శివ గణేష్ డిమాండ్ చేశారు. పరిశ్రమ నిర్మాణ సమయం నుండి కేంద్ర ప్రభుత్వ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారిని, ఆంధ్రప్రదేశ్ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డువారిని, జిల్లా కలెక్టర్ వారిని, తాసిల్దార్ వారిని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ వారిని, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిషరీస్ డిపార్ట్మెంట్ వారిని, ఏపీ స్టేట్ %ూ జ్యు% జోన్ డెవలప్మెంట్ వారిని, కోస్టల్ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ సౌత్ జోన్ వారిని పలుమార్లు పిటిషన్లు పంపించి సమస్యను తెలియజేస్తూ %ఎ/ం% రాజ్యలక్ష్మి మెరైన్ ఎక్స్పోర్ట్స్ రొయ్యల పరిశ్రమను నిలుపుదల చేయవలసినదిగా విన్నవించుకోవడం జరిగింది. దీనికి సంబంధించి వివిధ శాఖల అధికారులు వారి సబార్డినేట్లను ఎంక్వయిరీలు నిర్వహించి సమాచారం పంపించవలసిందిగా కోరడం-క్రింది అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడం ఇప్పటివరకు జరిగింది అని ఎలక్ట్రానిక్ ప్రింట్ అండ్ సోషల్ మీడియా ద్వారాను,సోషల్ మీడియా ద్వారాను ప్రజలకు తెలియజేస్తున్నానని అన్నారు. తదుపరి కార్యక్రమంగా న్యాయ పోరాటం నిమిత్తం కోర్టును ఆశ్రయిస్తున్నట్లు మరోతి శివ గణేష్ తెలియజేశారు.. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట గండేపల్లి కిర్లంపూడి మండల పార్టీల అధ్యక్షులు వరుసగా శ్రీవత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు, డాక్టర్ నక్కా సత్యనారాయణ, అవసరాల వెంకటాచల సుధాకర్, గోంపా కొండబాబు, నక్కిరెడ్డి విష్ణు చక్ర రావు తదితరులు పాల్గొన్నారు..

## కృషి,పట్టుదలతో ఉన్నతస్థాయికి ఎదగాలి

**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రెహానా**

**నేటి బాలలే రేపటి పౌరులు**


**ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో న్యాయ విజ్ఞాన సదస్సు**

**జడ్జి రెహానాను ఆదర్శంగా తీసుకోవాలని వక్తల పిలుపు**




చీరాల, నవంబర్ 14, ప్రజాపాలన : నేటి బాలలే రేపటి పౌరులు అని, దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం, కృషి, పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదగాలని,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రెహానా పిలుపునిచ్చారు.జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా, చీరాల మండలం ఈపూ రుపాలెంలోని, ఏ.పీ.మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో, ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞానసదస్సుకు, ముఖ్య అతిధిగా ప్రిన్సిపల్ జూని యర్ సివిల్ జడ్జి షేక్ రెహానా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి రెహానా మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులు,కావున బాల్యదశ నుండే ప్రతి ఒక్కరూ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా, ఇష్టపడి చదువుకుంటూ, దేశ రాజ్యాంగ నియమ నిబంధనలను అనుసరించి నడుచుకుంటూ, జీవితంలో ఉన్నత స్థితికి చేరు కోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్బంధ ఉచిత విద్యా హక్కు చట్టం, బాల కార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, మోటారు వాహన చట్టంతో సహా, బాలల యొక్క హక్కులు, విధులు, వారికి సంబంధించి న వివిధ చట్టాలను గురించి తెలియజేసి, న్యాయ వ్యవస్థలోకి రావాలన్న, ఆసక్తి కనబరిచిన విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.ప్రిన్సిపాల్ జె. సరళ మాట్లాడుతూ, రెహానా లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని, ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. జడ్జి రెహనాను మర్యా దపూర్వకంగా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నిర్వహించిన డిబేట్ పోటీలో, గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు జడ్జి బహుమతు లు అందజేశారు.విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. తొలుత భారత ప్రధమ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్ర పటానికి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.రమేష్ బాబు, అడ్వకేట్ ఏ.సతీష్ రెడ్డి, పి.ఎల్.వి యస్డీ.మతీన్, షిలోహు ఆర్క్, వైస్ ప్రిన్సిపాల్ శ్యామ్యూల్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో ట్యాంక్ బండ్ విగ్రహాల ప్రశస్తి తెలుగు పుస్తక ఆవిష్కరణ



చీరాల, నవంబర్ 14, ప్రజాపాలన : తెలుగుజాతి అభ్యుదయం కోసం, భాషా, సాహిత్య, సామాజిక, రాజకీయ, కళా రంగాలలో చిరస్మర ణీయ కృషి చేసిన మహనీయుల విగ్రహాలకు, చేసిన అక్షరార్చనే ట్యాంక్ బండ్ విగ్రహాల ప్రశస్తి రచన ప్రధాన ధ్యేయమని, చీరాలకు చెందిన ప్రముఖ కవి డాక్టర్ బీరం సుందర రావు అన్నారు. అమెరికాలోని డల్లాస్ నగరంలో, లివిస్ విల్లీ లో తెలుగు గ్రంథాలయ ప్రారంభోత్సవ సం దర్భంగా జరిగిన సభలో, సుప్రసిద్ధ సినీ గాయకులు ఎస్పీ చరణ్, ఎస్పీ శైలజలు, ట్యాంక్ బండ్ విగ్రహాల ప్రశస్తి గ్రంథాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన తానా ప్రపంచ సాహిత్య వేదిక అధ్యక్షులు డాక్టర్ తోటకూర ప్రసాద్ మాట్లాడుతూ, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, హైదరాబాద్ ట్యాంక్ బండ్ మీద, ప్రతిష్టింప చేసిన 33 మంది మహనీయుల విగ్రహాలతో, నగరానికి సరికొత్త శోభ వచ్చిం దన్నారు. విగ్రహాల ప్రాధాన్యతను, ప్రశస్తిని, పుస్తకంగా రాసి, ప్రచురించిన డాక్టర్ ఎస్.సుధాకర్ నాయుడు, డాక్టర్ ఎం.వి.శాస్త్రి, చెన్నపురి తెలుగు అకాడమీ అధ్యక్షులు డాక్టర్ తూమాటి సంజీవరావు ల కృషి అభినందనీయమన్నారు.మహనీయుల చరిత్రలు తెలియజేసే పుస్తకాన్ని, తమ చేతులమీదుగా,ఆవిష్కరించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని, సినీ గాయకులు చరణ్, శైలజలు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ వ్యవస్థాపకులు మల్లవరపు అనంత్, ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘ ప్రతినిధులు జొన్నల సుబ్రహ్మణ్యం, వి.లెనిన్ చంద్రహాస్, వీర్లపు చినసత్యం, చెరుకూరి వెంకట్, పలు రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులను ఆదుకుంటాం: ప్రభుత్వ విప్ గ్రంధి



భీమవరం, నవంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) :అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక మెంటేవారి తోటలో మంగళవారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ అగ్ని ప్రమాదంలో ఏడు పోర్షన్ల తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది, పోలీసులు మంటలను అదుపు చేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లుగా అనుమానిస్తున్నారు. సుమారు 15 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేశారు. కాగా సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించారు. అనంతరం ఒక్కొక్కరికి 15 వేలు చొప్పున ఏడు బాధిత కుటుంబాలకు ఒక లక్షా ఐదువేల రూపాయలను ఆయన సొంతంగా అందించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని, అందరికీ పక్కా ఇల్లు నిర్మిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో శ్రీనివాసులు రాజు, తాసిల్దార్ వై రవికుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఏఎం సి చైర్మన్ కోటిపల్లి బాబు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, సోషల్ మీడియా కన్వీనర్ రామిశెట్టి జయసూర్య, మద్దాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించిన శ్రీ చైతన్య




కడప జిల్లా పోరుమామిళ్ల ప్రజా పాలన ప్రతినిధి: పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ చైతన్య విద్యా సంస్థ ప్రిన్సిపాల్ రమేష్ అధ్యక్షతన పండిత జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవం గా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలలను పండిత నెహ్రూ మరియు స్వతంత్ర ఉద్యమ నేతల వేషధారణలో పిల్లలు ఆకట్టుకున్నారు. బాలలు అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు బాల బాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# శానిటేషన్, నీటి సరఫరాలో మున్సిపాలిటీ ఫెయిల్యూర్




నూజివీడు, నవంబర్ 14, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మున్సిపాలిటీ శానిటేషన్, నీటి సరఫరాలో ఫెయిల్యూర్ అయ్యిందని మునిసిపల్ టిడిపి ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ అన్నారు. టిడిపి కార్యాలయంలో ఆయన మంగళవారం మాట్లాడుతూ కొత్త ట్రాక్టర్లు వచ్చినా, ట్రక్కులు ఏర్పాటు చేయకుండా, వాటిని వినియోగించకుండా నిరుపయోగంగా ఉంచుతున్నారని అన్నారు. నెలలో 4నుండి వారం రోజులు నీటి సరఫరా జరగదని వాపోయారు. శాశ్వత ప్రణాళికలు కావాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ సాధారణ సమావేశం జరిగే ప్రతి నెలలో వీటి విషయమై ఎన్నిసార్లు అడిగినా, ఇదిగో అదిగో చేస్తామంటూ కుంటి సాకులు చెబుతున్నారని అన్నారు. కొత్తగా వచ్చిన ట్రాక్టర్లను సైతం ఎందుకు వినియోగించలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ఇకనైనా ప్రతి వార్డులో సానిటేషన్ సక్రమంగా నిర్వహించి, నిత్యం అన్ని వార్డులలోకి నీటిని సరఫరా చేయాలని కోరారు. కోతుల బెడదతో పట్టణవాసులు బెంబేలెత్తుతున్నారని వాపోయారు. అధ్వానంగా రోడ్లు ఉండడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఈనెల 17వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాక సందర్భంగా ప్రధానమైన కొన్ని రహదారులు అరిగిపోయే మాదిరిగా ఆగమేఘాల మీద పరిశుభ్రం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జి ప్లస్ త్రీ విధానంలో టిడ్కో గృహ నిర్మాణాలు తెలుగుదేశం పాలనలో 70 శాతం పూర్తయితే మిగిలిన 30 శాతం జగన్ పాలనలో నాలుగున్నర ఏళ్ళ కాలంలో అంగుళమైన నిర్మాణం అభివృద్ధి పనులు చేపట్టకుండా తాత్సారం చేస్తున్నారని అన్నారు. కేవలం టిడిపి పాలనలోనే గృహ నిర్మాణాలు చేపట్టారని అక్కసుతో వీటి నిర్మాణాలను పక్కన పెట్టినట్లు తెలిపారు. వీటన్నింటికీ రాబోయే రోజుల్లో వైసిపి నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

**మాటలకు పరిమితమైన అభివృద్ధి**

నూజివీడు నియోజకవర్గ, పట్టణ అభివృద్ధి కేవలం మాటలకి పరిమితమయ్యిందని నూజివీడు మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ తిరుమల శెట్టి సాధన లక్ష్మీ స్రవంతి అన్నారు. నూజివీడు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కౌన్సిలర్ స్రవంతి మంగళవారం మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో తాను కౌన్సిలర్ గా కొత్తగా ఎన్నికయ్యానని, రాజకీయాలకు అతీతంగా పట్టణంలోని అన్ని వార్డులు అభివృద్ధి చేస్తామని స్థానిక శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు చెప్పడంతో నిజమేనని నమ్మాను అన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్ చెప్పిన అభివృద్ధి కేవలం మాటలకు మాత్రమే పరిమితమైందని, క్షేత్రస్థాయిలో ఏమాత్రం అమలు కాలేదన్నారు. టిడిపికి చెందిన వార్డులే కాక అధికార పక్షానికి చెందిన వార్డులలో సైతం అభివృద్ధి అంతంత మాత్రమే ఉన్నట్లు చెప్పారు. ఎక్కడ చూసినా చెత్త కుప్పలేనని, గుంతల మయంగా రోడ్లు ఉండడంతో నిత్యం పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి రాకుండానే పట్టణంలో నీటి కష్టాలు వర్ణనాతీతంగా తయారయ్యాయని ఓ మహిళగా తన స్వీయ అనుభవంతో చెబుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తారు, కౌన్సిలర్లు సమస్యలను ఎలుగెత్తి చాటినా... అధికారులు స్పందించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో అధికారుల తీరులో కొంత మార్పు చోటు చేసుకుందని, తెలుగుదేశం పార్టీ రానున్న ఎన్నికలలో అధికారంలోకి రానున్న నిజాన్ని గ్రహించారో ఏమో... తమ ఫోన్లకు అధికారులు స్పందించటం కనిపిస్తోందన్నారు. అధికార యంత్రాంగం, అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు తీరు మార్చుకొని అభివృద్ధి, సంక్షేమం పట్ల దృష్టి సారించకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# 45 రోజుల తర్వాత రాకపోకలు పునరుద్ధరణ

రాజమండ్రి, నవంబర్ 14, :రాజమండ్రి రోడ్ కమ్ రైలు బ్రిడ్జికి మరమ్మతులు పూర్తయ్యాయి. దీంతో ఈ బ్రిడ్జిపై శనివారం నుండి రాకపోకలు పునరుద్ధరించారు. సుమారు 2.10 కోట్ల వ్యయంతో రాజమండ్రి రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జి మరమ్మతులు చేపట్టారు. ఆసియా ఖండంలోనే పొడవైన బ్రిడ్జిల్లో రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జి ఒకటి. 45 రోజులుగా బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను నిలిపివేశారు. తాజాగా బ్రిడ్జి మరమ్మత్తులు పూర్తికావడంతో... వాహనాలను అనుమతిస్తున్నారు. ఈ వంతెన పైనుంచి వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, కింద రైళ్ల రాకపోకలు కొనసాగుతుంటాయి. గోదావరిపై నిర్మించిన ఈ బ్రిడ్జి ఉభయగోదావరి జిల్లాలను కలుపుతుంది.రాజమండ్రి–కొవ్వూరు మధ్య దాదాపు 4.4 కిలోమీటర్ల పొడవున నిర్మించిన ఈ బ్రిడ్జి ఉభయ గోదావరి జిల్లాల ప్రజల రాకపోకలకు అనువుగా ఉంటుంది. దీంతో పాటు పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చెందింది. కొన్ని మరమ్మత్తులు చేసినా పదే పదే సమస్యలు వస్తుండడంతో... అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. రాజమండ్రి రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిపై భారీ వాహనాల రాకపోకలను నిషేధించారు. భారీ వాహనాలను గామన్ బ్రిడ్జి వైపు మళ్లిస్తున్నారు. తాజాగా మరమ్మతులు పూర్తికావడంతో...45 రోజుల తర్వాత తిరిగి రోడ్ కం రైల్వే బ్రిడ్జిపై వాహన రాకపోకలు మొదలయ్యాయి.గోదావరి నదిపై రాజమండ్రిలో నిర్మించిన రైల్ కమ్ రోడ్ బ్రిడ్జికి మరమ్మతులు పూర్తయ్యాయి. 1974 నవంబర్ 20న నాటి రాష్ట్రపతి ఫకృద్దీన్ ఆలీ అహ్మద్ ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. దశాబ్దాల తరబడి రైలు, రోడ్డు బ్రిడ్జిగా సేవలందించిన ఈ వంతెన సరైన నిర్వహణ లేకపోవడంతో పూర్తిగా పాడైంది. సెంట్రల్ క్యారేజ్ వే, వయాడక్ట్ భాగంతో పాటు వంతెన అప్రోచ్‌లు సహా దెబ్బ తిన్న సెకండరీ జాయింట్ల మరమ్మతుల నిమిత్తం సెప్టెంబర్ 27 నుంచి నవంబర్ 10 తేదీ వరకు బ్రిడ్జిని మూసివేశారు.మరమ్మతు పనులతో పాటు, తక్షణ పునరుద్ధరణ చేపట్టేందుకు వీలుగా ఈ వంతెనపై అన్ని రకాల వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. వయాడక్ట్ భాగం, అప్రోచ్‌లు సహా బీటీ క్యారేజ్‌వే పునరుద్ధరణ, 4.473 కిలోమీటర్ల పొడవున దెబ్బ తిన్న సెకండరీ జాయింట్ల వద్ద జియో గ్లాస్ గ్రిడ్‌ల ప్రత్యేక మరమ్మతులకు రూ.2.10 కోట్లను వెచ్చించినట్లు అధికారులు తెలిపారువాహన రాకపోకలకు అనుమతి ఇవ్వనున్నట్టు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ తెలిపారు. సాధారణ, లైట్ వెయిట్ వాహనాలకు మాత్రమే అనుమతి ఉందని, ఆర్అండ్‌బీ అధికారుల సూచనలతో మోటారు సైకిళ్లు, లైట్ మోటారు వెహికిల్స్, ఆటోలు, లగేజీ గ్యారేజీ లేని ఆర్టీసీ పల్లెవెలుగు బస్సులు మాత్రమే ఈ మార్గంలో అనుమతిస్తామన్నారు. ఈ విషయాన్ని గమనించి నిబంధన మేరకు ఈ బ్రిడ్జిపై నుంచి ప్రయాణాలు కొనసాగించాలన్నారు.

# పార్టీ, ప్రభుత్వం మధ్య.... సమన్వయం ఎక్కడ..?

విజయవాడ, నవంబర్ 13, : వైసీపీ పార్టీ, ప్రభుత్వం వేరు వేరు కాదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. పార్టీ ప్రచారాన్ని ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్నారని వస్తున్న విమర్శలపై ఆయన ఇలా స్పందించారు. అయితే నిజంగా పార్టీ , ప్రభుత్వం ఒకటేనా అంటే.. పార్టీ వేరు, ప్రభుత్వం వేరు అని చెప్పక తప్పదు. పార్టీ ప్రచారాలను విడిగా చేసుకోవాలి. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రభుత్వ కార్యక్రమాలు గానే నిర్వహించుకోవాలి. అలాంటి కార్యక్రమాలకు కొన్ని నియమ నిబంధనలు ఉంటాయి. ప్రోటోకాల్ ఉంటుంది. కానీ ఏపీలో అవేవీ లేవని.. ఇష్టారాజ్యంగా పాలన చేస్తున్నారన్న విమర్శలు విపక్షాలు ఎక్కువగా చేస్తున్నాయి. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వైసీపీ జెండాలు ఎగరేస్తున్న అధికారులుప్రస్తుతం వై ఏపీ నీడ్స్ జగన్ పేరుతో ఓ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇది పార్టీ కార్యక్రమం అనుకుంటారు ?కనీ.. ప్రభుత్వ కారక్రమం అని ప్రభుత్వమే ప్రకటించింది. వైసీపీ నేతలతో కలిసి అధికారులు పాల్గొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వైసీపీ జెండాలు ప్రభుత్వ అధికారులు ఎగురవేస్తున్నారు. ఇవి మీడియాలో వైరల్ అవుతున్నాయి. పార్టీ కార్యక్రమాలను ఇలా అధికారులతో నిర్వహింప చేయడం ఏమిటన్న చర్చ విస్తృతంగా జరుగుతోంది. ఇప్పటికే గడప గడపకూ మన ప్రభుత్వం పేరుతో పెద్ద ఎత్తున ప్రజాధనం ఖర్చు పెట్టి అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకుని పార్టీ ప్రచారం చేసుకున్నారని టీడీపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. పాంప్లెట్లు, టోపీలు, సంచుల కోసం కనీసం వందల కోట్లు ఖర్చు పెట్టారని.. ఇదంతా ప్రజాధనమననంటున్నారు. వైసీపీ సొంత ఖర్చు కాదు. కానీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారంతా వైసీపీ నేతలే. వాలంటీర్లు, గృహసారధులు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు ఉన్న చోట ఇంచార్జులు నిర్వహించారు. అందుకే ప్రభుత్వ ఖజానాను పూర్తి స్థాయిలో వైసీపీ పార్టీని నడిపేందుకు ఖర్చు పెట్టేస్తున్నారని టీడీపీ నేతలు ఇలాంటి కార్యక్రమాల వల్లే ఆరోపిస్తున్నారు. పార్టీ ప్రచారాలను ప్రభుత్వం ఖాతాలో వేసేందుకు విచ్చలవిడిగా కార్యక్రమాలు నిర్వహిసత్తా... ప్రజాధనంతో పాటు అధికారుల్ని



వాడేసత్తా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అంటున్నారు. సీఎం జగన్ ప్రభుత్వ పథకాలకు బటన్ నొక్కేందుకు వివిధ జిల్లాల్లో ప్రభుత్వం తరపున సభలు నిర్వహిస్తున్నారు. అయితే అవి పేరుకే ప్రభుత్వ సభలు. పూర్తిగా రాజకీయ కోణంలోనే జరుగుతూంటాయి. సీఎం జగన్ కూడా రాజకీయ ప్రసంగాలే చేస్తూంటారు. వేదికలను కూడా పూర్తిగా వైసీపీ ప్రచారసభ లుగా అలంకరిస్తారు. ఇలాంటి అంశాల ద్వారా ప్రజాధనాన్ని వైసీపీ కోసం వాడుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇటీవల ఐ ప్యాక్ కోసం ఓ అధికారిని యమించుకోవడానికి మార్కెటింగ్ శాఖ నోటిఫికేషన్ ఇచ్చింది. ఎలక్షనీరింగ్‌ను అర్హతగా నిర్ణయించారు. అంటే ఎన్నికల్లో ఉపయోగించుకోవడానికి ప్రజాధనంతో ఇలా నియమించుకుంటున్నారని టీడీపీ నేతలు ?రోపిస్తున్నారు. పార్టీ, ప్రభుత్వం ఒకటేనని సజ్జల ఎందుకు అంటున్నా సులువుగా అర్థం చేసుకోవచ్చని.. ప్రజాధనాన్ని పార్టీ కోసం ఖర్చు పెట్టుకునేందుకే ఇలా చెప్పుకుంటున్నారని టీడీపీ నేతలంటున్నారు.

# ఓటర్ల సహాయ కేంద్రమును ప్రారంభించిన డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్




గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి : సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ ఉదయం 11 గంటలకు గుంటూరులోని జనచైతన్య వేదిక హాల్లో ఓటర్ల సహాయ కేంద్రాన్ని పూర్వ ఎన్నికల అధికారి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రారంభించి ప్రసంగించారు. ప్రారంభ సభ కు సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ జాయింట్ సెక్రెటరీ వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డీ అధ్యక్షత వహించారు.ఓటర్ల అవగాహన కోసం ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004250264 ను ఆవిష్కరించారు. వాట్సాప్ నెంబర్ 8790005577 ను ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల అనుమానాలు నివృత్తి చేసుకోవడానికి, నూతనంగా ఓటర్లుగా నమోదు కావడానికి, అనర్హత ఓట్లను తొలగించుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ను వాట్సాప్ నెంబర్ను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ డిసెంబర్ 2, 3 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్ బూతుల వద్ద ఓట్ల పరిశీలన కార్యక్రమం అధికారికంగా జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాను పరిశీలించి స్వచ్ఛమైన ఓట్ల జాబితా రూపకల్పనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విజయవాడ నగర పూర్వ మేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్,ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రంగయ్య, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కే.సత్యనారాయణ,రామ సుబ్బారావు వివిధ ప్రజాసంఘాల స్వచ్ఛ%శీ%ద సంస్థల నేతలు ప్రసంగించారు.

# బద్వేల్ గ్రంథాలయంలో బాలల దినోత్సవ వేడుక....!



బద్వేలు నవంబరు 14,మంగళవారం,బద్వేలు పట్టణం పప్పుల వీధి నందుగల ప్రభుత్వ గ్రంథాలయ శాఖలో భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి శ్రీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి 134 వ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం లైబ్రేరియన్ వడ్డెపోగు లక్ష్మీదేవి ఆధ్వర్యాన ఘనంగా జరుపుకున్నారు. ముందుగా నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన పూలే ఆశయ సాధన సమితి ఛైర్మెన్ బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ మొట్టమొదటి ప్రధానిగా భారతదేశానికి సేవలందించిన పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారికి బాల బాలికలు అన్నా గులాబీలు అన్నా మహా ఇష్టమని అన్నారు.అమాయకమైన చూపులు,అందమైన నవ్వులు,స్వార్థం లేని మనసు,కల్మషం లేని మాటలు బాలల స్వంతం అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా దేశమంతటా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన ఆవాజ్ కమిటీ అధ్యక్షులు ఎస్.ఏ. సత్తార్ మాట్లాడుతూ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ దేశ స్వాతంత్రం కోసం తను గడిపిన జైలు జీవితంలో తన కుమార్తె ఇందిరా గాంధీకి ఎన్నో ఉత్తర ప్రత్యుత్తరాలలో తన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరపాలని కోరుకున్నారని ఆ మహనీయుని జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవడం అదృష్టమని అన్నారు . అనంతరం సామాజిక సేవలందిస్తున్న పూలే ఆశయ సాధన సమితి ఛైర్మెన్ గురుమూర్తి,ఆవాజ్ కమిటీ బద్వేలు పట్టణ అధ్యక్షులు యస్.ఎ సత్తార్ గార్లను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పి.అలంగీర్ , కృష్ణయ్య, రసూల్, ఖాజా గౌస్, సుబ్బయ్య , నవ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయినులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# జగ్గంపేట సర్కిల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ



గండేపల్లి ప్రజాపాలన ప్రతినిధి. కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మంగళవారం జగ్గంపేట . గండేపల్లి. పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ జగ్గంపేట, గండేపల్లి.పోలీస్ స్టేషన్ లో రికార్డులను పరిశీలించారు. పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రతి పోలీస్ స్టేషన్లో సాధారణ తనిఖీలు చేయడం జరుగుతుందని అందులో భాగంగా జగ్గంపేట గండేపల్లి స్టేషన్లో తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు.జగ్గంపేట సీఐ బి. సూర్య అప్పారావు, ఎస్సై నాగార్జున రాజు, ఎస్సై .వై గణేష్ కుమార్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎస్పి వెంట పెద్దాపురం డిఎస్పీ లతా కుమారి, పోలీస్ సిబ్బంది ఉన్నారు....

# వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమం



బ్రహ్మంగారిమఠం ప్రజా పాలన ప్రతినిధి: బ్రహ్మం గారి మఠం రేకులకుంట పంచాయతీ అగ్రహారంలో జరిగిన వై ఎ పి నీడ్స్ జగన్ నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి, హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 99% అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు వివరిస్తూ 2024లో మళ్ళీ జగన్ ఎందుకు కావాలో ప్రతి ఒక్కరికి తెలియ చెప్పాలని ఆయన నాయకులను గృహసారథులను కోరారు, ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సుబ్బారెడ్డి, పార్టీ అధ్యక్షుడు రత్నకుమార్, జెసిఎస్ మండల కన్వీనర్ రాజా నాయుడు, ఉప సర్పంచ్ ముత్యాల బసిరెడ్డి , పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు తదితరులు ఉన్నారు.

# నల్లమల్లలో వన్యప్రాణి వేట

కర్నూలు, నవంబర్ 14, :నల్లమల అడవి ప్రాంతంలో యదేచ్ఛగా వన్య ప్రాణి వేట కొనసాగుతుంది. ఫారెస్ట్ పోలీసులు వేటగాళ్ల నుంచి నాటు తుపాకులు స్వాధీనం చేసుకుంటుండటంతో ఒక్కసారిగా నల్లమల అడవి ప్రాంతం ఉలిక్కిపడింది. నల్లమల అడవిలో జింకలను, దుప్పులను వేటాడి వాటి మాంసం 500 రూపాయలు చొప్పున అమ్మడమే వృత్తిగా చేసుకున్న కొందరు వేటగాళ్లను పోలీసులు అరెస్టు చేశారు. వెలుగోడు అడవి ప్రాంతములో అడవి జంతువుల వేటకు వెళ్తున్న ఆరుగురు వేటగాళ్ళు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఆరు నాటు తుపాకులు, నాటు సారాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అక్రమ తుపాకులు కలిగి వుంటే కఠిన చర్యలు తప్పవని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నాగభూషణంహెచ్చరించారు. వెలుగోడు రిజర్వ్ ఫారెస్ట్ సమీపంలోని గట్టు తాండ వద్ద అడివిలోకి నాటు తుపాకులతో వేటకు వెళ్తున్న ఆరుగురు వ్యక్తులు అరెస్ట్ చేయగా మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. వారి కోసం గాలిస్తున్నామని త్వరలోనే అరెస్టు చేస్తామని పోలీసు అధికారులు తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఆయుధాలు కలిగి ఉంటే స్వచ్ఛందంగా వచ్చి పోలీస్ స్టేషన్లో అప్పజెప్పాలని వారిపై చర్యలు తీసుకుని అవకాశం తక్కువగా ఉంటుందని సూచించారు.అరెస్ట్ అయిన ఆరు మందిలో నేర చరిత్ర పరిశీలిస్తే అందరూ గతంలో నేరచరిత్ర కలిగిన వారిగా గుర్తించారు. పలు సంఘటనల్లో వీరిపై అనేక కేసులు నమోదు అయ్యాయని.. వీరులో కొందరు గంజాయి, మరికొందరు సారా, మరికొందరు చిన్న చిన్న అల్లర్లలో పాల్గొన్నప్పుడు నమోదైన కేసుల్లో ఉన్నారని వెల్లడించారు. వీరిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలిస్తామని తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి ముద్దాయిలను అరెస్టు చేసిన ఆత్మకూరు పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 15, నవంబరు 2023

## రాష్ట్రాన్ని కోర్టు కేసుల మయం చేశారు!

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జైలుకెళ్లి పదహారు నెలలు గడిపారు. కాబట్టి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కూడా జైలుకెళ్లి వస్తే రెండు విధాలుగా లాభం ఉంటుందని భావించినట్లుంది. నిత్యం ప్రతిపక్ష నేతలు జగన్ జైలు జీవితం గురించి ఆరోపణలు చేస్తుంటారు. కాబట్టి తను తన పార్టీవారు కూడా ప్రతిపక్ష నేతలపై ఇదే ఆరోపణ చేసి ఎదురుదాడి చేయవచ్చునేది ఒక కారణం కాగా, రెండవ కారణం ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతలను ప్రజల మధ్య లేకుండా చేయవచ్చునే దురాలోచన కావచ్చు. అయితే ఈ దురాలోచన కూడా ఆచరణలో తిప్పికొట్టింది. వాస్తవంలో టీడీపీ హయాంలో స్కామ్‌లు జరిగి వుంటే నాలుగేళ్ల కాలం ఎందుకు చర్యలు తీసుకోలేదనే చర్చ తటస్థ ఓటర్లు, మేధావులు, డాక్టర్లు, అధ్యాపకులు, కళాకారులు కొంతమేర రాజకీయాలకు దూరంగా వుండే మధ్యతరగతి ప్రజల్లో సాగుతోంది. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి ఈ చర్యకు దిగడమంటే కోట్లాది రూపాయలను ఉచితాల కింద నాలుగేళ్లుగా పంపకం చేస్తున్నా గెలుపు మీద అపనమ్మకంతో ఉన్నారనే వాదన తుదకు గ్రామీణ ప్రాంతాల్లో కూడా వినపడుతోంది. చంద్రబాబు నాయుడుపై కేసులు నమోదు చేయడంతో తేనె తుట్టెను కదిపినట్లయింది. రాష్ట్రంలోని పలు ప్రజాస్వామ్య పౌర హక్కుల సంఘాలు, రాజకీయ నేతలు ఎదురు కేసులు పెట్టడం ముఖ్యమంత్రికే ఇబ్బందికరంగా మారింది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై సీబీఐ, ఈడీ నమోదు చేసిన కేసులు పదేళ్లు గడిచినా వాయిదాల పర్వంలో కొనసాగుతున్నాయి. ఈ కేసులను ఎన్నికల లోపు విచారణ జరిపేట్టు చర్యలు తీసుకోవాలని మాజీ పార్లమెంటు సభ్యులు కాపు నేత హరిరామ జోగయ్య హైదరాబాద్ హైకోర్టులో వేసిన పిటిషన్ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం కింద నమోదు కావడం ముఖ్యమంత్రికి పీకల మీదకు వచ్చినట్టయ్యింది. మరోవైపు పార్లమెంటు సభ్యులు రఘురామకృష్ణంరాజు జగన్మోహన్ రెడ్డి కేసులను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించి వున్నారు. ఈ లోపు సుప్రీంకోర్టులో అశ్విన్ ఉపాధ్యాయ వేసిన పిల్ విచారణ సందర్భంగా ప్రజాప్రతినిధులపై వున్న క్రిమినల్ కేసులు సత్వరం విచారణ జరిగేట్టు ఆయా హైకోర్టులు ట్రయల్ కోర్టులను ఆదేశించాలని సూమోటివ్‌గా కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టాలని కోర్టు ఆదేశాలు జారీ చేయటం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరింత ఇరకాటంలో పడేసింది. వీటికి తోడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఏకంగా సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ రాస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు విజయసాయి రెడ్డి పదేళ్లుగా బెయిల్‌పై వుండి అధికార పదవుల్లో వుంటూ బెయిల్ నిబంధనలు అతిక్రమించి వ్యవహరిస్తున్నారని, వారి బెయిల్ రద్దు చేయాలని లేఖ రాశారు. బీజేపీ పెద్దల అనుమతి లేనిదే ఇలాంటి లేఖ రాస్తారా అన్న చర్చ రాష్ట్రంలో సాగుతోంది. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడిపై నమోదు చేసిన కేసులు ఆలా వుంచితే ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇటీవల కాలంలో హైకోర్టు సుప్రీంకోర్టుల్లో నమోదైనన్ని కేసులు బహుశా దేశంలోని ఏ రాష్ట్రంలోనూ గతంలోనూ భవిష్యత్తులోనూ వుండవేమో. ఇంతకాలం హైకోర్టులో రాష్ట్రంలోని కక్షిదారులు మాత్రమే కోర్టు పక్షులుగా తిరిగేవారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వమే కోర్టు పక్షిగా తయారైంది. గతంలో కోర్టు ఆదేశాలు అమలు చేయని ఐఏఎస్ అధికారులు హైకోర్టు మెట్లెక్కి జరిమానాలకు, జైలు శిక్షలకు గురయ్యేవారు. ఇప్పుడు ఏకంగా రాష్ట్ర ప్రభుత్వమే ఆ స్థానాన్ని ఆక్రమించింది. ఈ కేసుల జాబితా చాంతాడంత వుంది. ఎన్ని కేసులు నమోదు అయినా ముఖ్యమంత్రి చేతి చిలుము వదలదు. ప్రజాధనం కోట్లాది రూపాయలు మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేయవలసి వుంటుంది. వైసీపీ పాలన మొదలైనప్పటి నుండి ఇప్పటి వరకు కోర్టు కేసులకు చేసిన వ్యయంతో గొంతెండి పోతున్న రాయలసీమలో ఒక ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తిచేసి వుండవచ్చు. వైసీపీ ప్రభుత్వం తీరుపై తెలుగుదేశం జనసేన పార్టీల కూటమి ప్రజాక్షేత్రంలో తాడో పేడో తేల్చుకొనేందుకు సిద్ధమౌతుంటే, ఈ దురాగతాలను పలు పౌర సంస్థలు కోర్టుల్లో సవాలు చేస్తున్నాయి. సామాజిక కార్యకర్త పచ్చిమాల బాబ్జీ తూర్పు గోదావరి జిల్లాలో గురుకుల పాఠశాలలో వసతులపై హైకోర్టులో వేసిన కేసు విచారణ సమయంలో 'మనం ఎలాంటి సమాజంలో బతుకుతున్నాం' అని న్యాయమూర్తి చేసిన కామెంట్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పరిపాలన పరువు గంగలో కలిపింది. 'విద్యార్థులకు మంచాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వముందా' అని హైకోర్టు ప్రశ్నించడం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'నాడు నేడు' పథకంలోని డొల్లతనాన్ని బైటపెట్టింది. రాష్ట్రంలో జరుగుతున్న ఆర్థిక అరాచకంపై పార్లమెంటు సభ్యులు రఘురామకృష్ణం రాజు ఏపీ హైకోర్టులో ఒక కేసు వేశారు. గతంలో ఇలాంటి ఆరోపణలపై నేతలు ప్రజాక్షేత్రంలో తేల్చుకొనేవారు. ఇప్పుడు సీను కోర్టులకు మారింది. అది కూడా రాష్ట్ర ప్రభుత్వం కట్టుకున్న పుణ్యమే. రాష్ట్రంలో పౌర హక్కులు హరింపబడుతున్నాయి. ప్రతిపక్షాల నేతలు ప్రభుత్వ వ్యతిరేక ప్రకటనలు చేస్తే కేసులు నమోదు చేస్తున్నారు. నిరసన తెలపడం పౌరుల ప్రాథమిక హక్కు. ఇప్పుడు పోలీసుల అనుమతి లేనిదే వీధుల్లోనికి రానివ్వడం లేదు. రాష్ట్రంలో ప్రతిపక్షాలకు ఒక రాజ్యాంగమూ అధికార పార్టీకి మరొక రాజ్యాంగమూ అమలు కావటం మొదలై అధికార పార్టీకి ప్రభుత్వానికి మధ్య వుండవలసిన సరళ రేఖ చెరిగిపోయింది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల నేతలు, పౌర హక్కుల సంఘాలే కాకుండా ఆఖరుకు చిల్లర మల్లర కాంట్రాక్టులు చేసిన కాంట్రాక్టర్లు కూడా వందల సంఖ్యలో హైకోర్టు తలుపు తట్టవలసి వస్తోంది. స్కిల్ కేసు నమోదు గురించి ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి నిబంధనలకు వ్యతిరేకంగా హైదరాబాద్ ఢిల్లీల్లో ప్రెస్ మీట్‌లు నిర్వహించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఏపీ యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ కాంపైనింగ్ సంస్థ ఏపీ హైకోర్టులో కేసు దాఖలు చేసింది. ఇవన్నీ అటుంచి గతంలో ప్రభుత్వ భవనాలకు పార్టీ రంగులు వేసి తుదకు హైకోర్టు వద్ద మొట్టికాయలు తిని వందలాది కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని బుగ్గిపాలు చేశారు. ఇప్పుడు సచివాలయాల వద్ద పార్టీ జెండాలు పాతడమే కాకుండా జిల్లా కలెక్టర్లు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. రాష్ట్రంలో ఇంకా ప్రజాస్వామ్యం అంతరించలేదు. కాబట్టి ఎవరో ఒకరు హైకోర్టు తలుపు తట్టవచ్చు.

# పెరుగుతున్న నిరుద్యోగ సంక్షోభం

చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగంలో అత్యధిక స్థాయిలో ఉపాధికి అవకాశాలు ఉంటాయి. అటువంటి రంగం కోలుకోడానికి దోహదం చేయని ఆర్థిక వృద్ధి స్వభావం వలన ఒకపక్క ఆర్థిక వృద్ధి రేటు పెరుగుతున్నట్టు కనిపిస్తున్నా, ఉపాధి అవకాశాలు మాత్రం ఏమాత్రమూ పెరగలేదు. బడా పెట్టుబడిదారులకు ఉపాధి అవకాశాల కల్పన పేరుతో ప్రభుత్వం అనేక రాయితీలు ఒక పక్క ఇస్తున్నా, తన వంతుగా ఉపాధి అవకాశాలను కల్పించే బాధ్యతను మాత్రం ఈ ప్రభుత్వం నెరవేర్చడం లేదు. ప్రభుత్వ రంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి పూనుకోవడం లేదు. పెట్టుబడిదారులు మరింత ఎక్కువగా పెట్టుబడులు పెట్టేలా వారిని ప్రోత్సహించడమే ప్రధాన సూత్రంగా మోడీ ప్రభుత్వ విధానాలు రూపొందాయి. పెట్టుబడులు ఎంత పెరిగితే ఆర్థికవృద్ధిరేటు అంత ఎక్కువ పెరుగుతుంది అన్నది దీని వెనుక ఆలోచన. మన ఆర్థిక వ్యవస్థలో పని చేయగలిగిన వారిలో ఎంతమంది "ఉద్యోగులు", ఎంతమంది "నిరుద్యోగులు" అని స్పష్టంగా విభజించి చూడడం సాధ్యం కాదు. పలువిధాలుగా కాజువల్ ఉద్యోగాలు ఉండడమే గాక, ఆ విధమైన ఉద్యోగాల సంఖ్య కూడా భారీగా పెరుగుతోంది. అందుచేత స్పష్టంగా నిరుద్యోగం ఎంత ఉందో నిర్ధారించడం చాలా చిక్కులతో కూడుకున్న పని. "గత ఏడాది కాలంలోనో, గత ఆరు నెలల కాలంలోనో మీకు ఎన్ని రోజులు పని దొరికింది, రోజుకు ఎన్ని గంటల చొప్పున దొరికింది" అని సర్వేలో వ్యక్తులను అడగాలి. ఎంతగడువు ను కొలబద్దగా ఎంచుకున్నాం, ఎన్ని గంటల పని చేస్తే పూర్తి స్థాయి ఉపాధి దొరికినట్టు పరిగణిస్తాం అన్న దానిని బట్టి నిరుద్యోగం ఎంత మోతాదులో ఉందో నిర్ధారించడం జరుగుతుంది. జాతీయ శాంపిల్ సర్వేలో (1) సాధారణంగా ఉపాధి ఉంటోందా? (2) వారంలో ఎన్ని రోజులు ఉపాధి దొరుకుతోంది? (3) ఏ రోజుకు ఆ రోజు ఉపాధి దొరుకుతోందా?–ఇలా మూడు రకాల ప్రమాణాలను వాడతారు. ప్రతీ ఏడూ చిన్న సైజు శాంపిల్‌నే తీసుకున్నా ఐదేళ్ళకు ఒకసారి పెద్ద సైజు శాంపిల్‌ను తీసుకుని సర్వే చేస్తారు. జాతీయ శాంపిల్ సర్వే ఫలితాలను ఏడాదికొకమారు ప్రకటిస్తారు. సెంటర్ ఫర్ మోనిటరింగ్ ఇండియన్ ఎకానమీ అనే ఒక ప్రభుత్వేతర సంస్థ ప్రతీ నెలా నిరుద్యోగ సర్వే నిర్వహిస్తుంది (పట్టణాల్లో ప్రతీ వారమూ నిర్వహిస్తారు). సర్వే జరిగిన రోజున ఉపాధి లభించినదీ లేనిదీ అడుగుతారు. పని చేయడానికి సిద్ధంగా ఉన్న మొత్తం శ్రామిక ప్రజానీకంలో ఎంత శాతానికి ఉపాధి లభించినదీ లెక్కించి దాని ఆధారంగా నిరుద్యోగం ఎంత శాతం ఉందో నిర్ధారిస్తారు. ఈ సంస్థ అనుసరించే విధానం పట్ల ఎవరికైనా అభ్యంతరాలు ఉండవచ్చు కాని ఆ సంస్థ వెల్లడించే గణాంకాలు చాలా కాలంగా ఆమోదయోగ్యంగా ఉన్నాయి. అందుచేత నిరుద్యోగంలో ఉన్న ధోరణులను పరిశీలించడానికి అవి ప్రాతిపదికగా చాలామంది, ముఖ్యంగా పరిశోధకులు తీసుకుంటున్నారు. సి.ఎం.ఐ.ఇ తాజాగా విడుదల చేసిన గణాంకాలు 2023 అక్టోబరు మాసానికి సంబంధించినవి. వాటిని బట్టి చూస్తే దేశంలో నిరుద్యోగం 10.05 శాతం ఉంది. అందులో గ్రామీణ నిరుద్యోగం 10.82 శాతం ఉంటే, పట్టణాల్లో 8.44 శాతం ఉంది. సెప్టెంబరు మాసంలో 7.09 శాతం ఉంటే అక్టోబర్ నెలలో చాలా ఎక్కువ మోతాదులో పెరుగుదల కనిపిస్తోంది (2020లో మోడీ ప్రభుత్వం హఠాత్తుగా లాక్‌డౌన్ ప్రకటించాక నిరుద్యోగం అమాంతం పెరిగిపోయింది.). మే 2021లో కరోనా అదుపులోకి వచ్చాక మళ్ళీ ఎక్కువగా పెరుగుదల కనిపిస్తున్నది ఇప్పుడే. గత ఐదు సంవత్సరాలుగా మన



దేశంలో పని చేస్తున్నవారి సంఖ్య 40 కోట్లుగా, ఎటువంటి పెరుగుదలా లేకుండా ఉంటోంది. అంటే గడిచిన ఐదేళ్ళలోనూ కొత్తగా ఉపాధి అవకాశాలు పెరగలేదని గ్రహించాలి. ఈ అక్టోబర్ మాసంలో నిరుద్యోగంలో ఒక్కసారి ఎక్కువగా పెరుగుదల కనిపించింది. అదే నెలలో ఉపాధి కోసం ప్రయత్నించేవారి సంఖ్య కూడా అదే మోతాదులో పెరిగింది. అంటే ఉపాధి పొందుతున్నవారి సంఖ్యలో ఏ మార్పూ లేదు. దీనిని బట్టి భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఉపాధి అవకాశాలలో పెరుగుదల లేకపోవడం అనేది ప్రధాన ధోరణిగా ఉందని మనం గ్రహించాలి. సి.ఎం.ఐ.ఇ లెక్కల ప్రకారం 2019లో 5.27 శాతం ఉన్న నిరుద్యోగం 2020లో 8 శాతానికి పెరిగింది. ఆ తర్వాత రెండు సంవత్సరాలలో అది 5.98 శాతం, 7.33 శాతం గా నమోదైంది. 2023లో అది మరింత పెరిగింది. ఇప్పుడు దేశంలో ఉపాధి కోరుతున్న శ్రామిక జనం సంఖ్య పెరుగుతున్నా, లభిస్తున్న ఉద్యోగాలు మాత్రం ఏ పెరుగుదలా లేకుండా యథాతథంగా ఉన్నాయి. యుక్త వయస్సు వచ్చి ఉపాధి కోరుకుంటున్నవారి సంఖ్య ఏటా ఏ మోతాదులో పెరుగుతోందో, కనీసం ఆ మోతాదులో కూడా ఉపాధి అవకాశాలు పెరగడం లేదు. కొంతమంది వ్యాఖ్యాతలు ఉపాధి అవకాశాలలో పెరుగుదల లేకపోడానికి కారణం మన దేశ ఆర్థిక వ్యవస్థ ఇంకా కరోనా మహమ్మారి దెబ్బ నుండి పూర్తిగా కోలుకోలేకపోవడమే అని అంటున్నారు. ఈ వ్యాఖ్యానంలో ఏ కాస్తైనా పస ఉన్నదని అనుకుంటే వాళ్ళు వాస్తవ జిడిపిలో వృద్ధిని ప్రమాణంగా తీసుకున్నట్టు భావించాలి. మహమ్మారి అనంతరం మన జిడిపి పుంజుకుంటున్న వేగం నిస్సందేహంగా చాలా నెమ్మదిగా ఉంది. కాని ప్రభుత్వం మాత్రం ప్రపంచంలోనే అతి వేగంగా జిడిపి పెరుగుతున్న దేశం మనది అంటూ గొప్పలు పోతోంది. ఏదేమైనా, ఈ జిడిపిలో వృద్ధి రేటు పెరుగుదల తక్కువగా ఉందనే ఒక్క విషయమే ప్రస్తుత పరిస్థితిని వివరించేందుకు సరిపోదు. ఉదాహరణకి, 2019తో పోల్చుకుంటే మన వాస్తవ జిడిపి 2023 నాటికి 16 శాతం పెరిగింది. మరి ఆ మేరకైనా ఉపాధి అవకాశాలు 2019తో పోల్చుకుంటే పెరగాలి కదా. కాని అలా పెరగలేదు. అంటే జిడిపి పెరుగుదల స్వభావం ఏమిటో మనం పరిశీలించాలి. కేవలం జిడిపి వృద్ధి రేటు పెరిగినంత మాత్రాన ఉపాధి అవకాశాలు వాటంతట అవే పెరిగిపోతాయని అనుకోలేము. ఈ వృద్ధి ఏ విధంగా సాధ్యపడింది అన్న అంశాన్ని మనం పరిశీలించాలి. అంతకు పూర్వపు కాలంతో పోల్చితే మన వృద్ధి పెరుగుదల స్వభావం గత కొన్ని సంవత్సరాలుగా మారిపోతున్నది. ఆర్థిక వృద్ధి నమోదౌతున్నా అది ఉపాధి వృద్ధికి దారి తీయడం లేదు. నయా ఉదారవాద విధానాల కారణంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం ప్రతికూల పరిస్థితులనెదుర్కుంటోంది. ఈ రంగానికి ప్రభుత్వం ఇచ్చే తోడ్పాటును క్రమంగా ఉపసంహరించారు. పైగా విదేశీ సరుకుల దిగుమతులమీద ఏ ఆంక్షలూ లేకపోవడంతో ఈ రంగానికి పోటీ బాగా పెరిగిపోయింది. ఆ పోటీని తట్టుకునే విధంగా ప్రభుత్వం తోడ్పడి వుండాలి. కాని దానికి భిన్నంగా అంతవరకూ ఉన్న తోడ్పాటునే వెనక్కి తీసుకున్నారు. పులి మీద పుట్రలాగా మోడీ ప్రభుత్వం పెద్దనోట్ల రద్దును హఠాత్తుగా అమలు చేసింది. జిఎస్‌టి విధానం గుదిబండ అయింది. ఇవన్నీ చాలవన్నట్టు కోవిడ్ కాలంలో విధించిన లాక్‌డౌన్ దెబ్బకి ఈ రంగం పూర్తిగా కుదేలైంది. ఇప్పటికీ ఈ రంగం ఆ స్థితి నుండి కోలుకోనేలేదు. కోవిడ్ అనంతర కాలంలో ఆర్థిక వృద్ధిరేటు పెరిగినా, అది ఈ రంగానికి ఏ విధంగానూ ఉపయోగపడేదిగా లేదు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగంలో అత్యధిక స్థాయిలో ఉపాధికి అవకాశాలు ఉంటాయి. అటువంటి రంగం కోలుకోడానికి దోహదం చేయని ఆర్థిక వృద్ధి స్వభావం వలన ఒకపక్క ఆర్థిక వృద్ధి రేటు పెరుగుతున్నట్టు కనిపిస్తున్నా, ఉపాధి అవకాశాలు మాత్రం ఏమాత్రమూ పెరగలేదు. బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక విధానాలు ఉపాధి అవకాశాలను పెంచడానికి ఏ మాత్రమూ తోడ్పడవని దీనిని బట్టి స్పష్టం అవుతోంది. పెట్టుబడిదారులు మరింత ఎక్కువగా పెట్టుబడులు పెట్టేలా వారిని ప్రోత్సహించడమే ప్రధాన సూత్రంగా మోడీ ప్రభుత్వ విధానాలు రూపొందాయి. పెట్టుబడులు ఎంత పెరిగితే ఆర్థికవృద్ధిరేటు అంత ఎక్కువ పెరుగుతుంది అన్నది దీని వెనుక ఆలోచన. అయితే, ఈ విధానాలు నిరుపయోగం. మొదటి కారణం: కొద్దిమంది గుత్తాధిపతుల ఆధిపత్యంలో మార్కెట్ నడుస్తున్నప్పుడు మార్కెట్‌లో కొనుగోలుశక్తి, లేదా డిమాండ్ ఎంతమేరకు పెరగవచ్చు అన్న అంచనాను బట్టి పెట్టుబడులను ఎంతమేరకు పెంచాలి అన్నది నిర్ణయించడం జరుగుతుంది. అంటే మార్కెట్‌లో కొనుగోలుశక్తి పెంచే చర్యలను తీసుకుంటేనే అదనంగా పెట్టుబడులు వస్తాయి. డిమాండ్‌ను పెంచే చర్యలు లేకపోతే పెట్టుబడిదారులు తమకు లభించిన ప్రోత్సాహకాలను చక్కగా దాచుకుంటారే తప్ప పెట్టుబడులు అదనంగా పెట్టరు. పైగా ఆ పెట్టుబడిదారులకు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వడానికి ప్రభుత్వం తాను చేసే వ్యయాన్ని కుదించుకుంటుంది. దాని ఫలితంగా సంక్షేమానికి పెట్టే ఖర్చు తగ్గి, మార్కెట్‌లో డిమాండ్ తగ్గిపోతుంది. అంటే ప్రభుత్వం ఆశించిన వృద్ధి కూడా ఆచరణలో రాదు. రెండవది: ఒకవేళ ప్రభుత్వం కోరుకున్నట్టుగానే పెట్టుబడిదారులు అదనంగా పెట్టుబడులు పెట్టారని, దాని ఫలితంగా జిడిపి వృద్ధిరేటు పెరిగిందని అనుకున్నా, ఆ వృద్ధి జరిగే రంగాలలో ఉపాధి వృద్ధి మాత్రం జరగదు. ఉపాధి అవకాశాలను కల్పించగల చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వడం నిలిపివేసింది కదా. అదీ కారణం. బడా పెట్టుబడిదారులకు ఉపాధి అవకాశాల కల్పన పేరుతో ప్రభుత్వం అనేక రాయితీలు ఒక పక్క ఇస్తున్నా, తన వంతుగా ఉపాధి అవకాశాలను కల్పించే బాధ్యతను మాత్రం ఈ ప్రభుత్వం నెరవేర్చడం లేదు. ప్రభుత్వ రంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి పూనుకోవడం లేదు. ఆర్థిక వనరులు తగినంతగా లేకపోవడమే కారణం అని అంటోంది. కాని ఆర్థిక వనరుల కొరత దేని వలన వచ్చింది? పెట్టుబడిదారులకు అదనంగా రాయితీలు ఇచ్చినందువల్ల కాదా? ఒకపక్క నిరుద్యోగం పెరిగిపోతోందని గణాంకాలు వెల్లడి చేస్తూంటే ప్రభుత్వం మరోపక్క గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వెచ్చించవలసిన నిధులలో కోత పెడుతోంది. బడా పెట్టుబడిదారుల కొమ్ము కాసే ఈ బిజెపి ప్రభుత్వం ఆది నుంచీ ఈ ఉపాధి హామీ పథకానికి వ్యతిరేకమే. అధికారంలోకి వచ్చాక ఏదో ఒక కారణంతో ఆ పథకాన్ని నీరుగార్చడానికే ప్రయత్నిస్తోంది. ఇప్పుడు ఆ పథకంలో అవినీతి చోటు చేసుకుంటోందన్న సాకుతో దానిని దెబ్బ తీయడానికి పూనుకుంటోంది. నిరుద్యోగం పెరగడం అనే వాస్తవాన్నే కాకుండా, నిరుద్యోగ సమస్య పట్ల బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి ఎంత అర్థరహితమో దానినీ మనం చూడాలి.

# ప్రైవేటు గుప్పెట్లోకి గిడ్డంగులు...

మినీరత్న కేటగిరిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (సిడబ్ల్యుసి) ప్రైవేటీకరణకు మోడీ ప్రభుత్వం దూకుడు మీదుంది. కేంద్రంలో రెండవ తడవ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వరంగ సంస్థల (పిఎస్‌యు) మోనిటైజేషన్ (నగదీకరణ) ప్రణాళికను సర్కారు వెల్లడించగా, అన్ని వర్గాల నుంచి విమర్శలు రావడంతో కొంత స్తబ్ధుగా కనిపించినా చాపకింద నీరులా మోనిటైజేషన్ పైప్‌లైన్‌లోని ప్లాన్లను ఒక్కొక్కటిగా ఆచరణలో పెడుతోంది. అందులో భాగమే సిడబ్ల్యుసి గిడ్డంగుల ప్రైవేటీకరణ. తెలుగు రాష్ట్రాల్లోని ఆరు ప్రదేశాలతో సహా దేశ వ్యాప్తంగా 54 చోట్ల సిడబ్ల్యుసి గోదాముల ప్రైవేటీకరణ నిమిత్తం రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సేవల సంస్థ 'నైట్‌ఫ్రాంక్'తో సిబ్ల్యుసి ఒప్పందం కుదుర్చుకుంది. సిడబ్ల్యుసి భూముల్లో అధునాతన వసతులతో నైట్‌ఫ్రాంక్ గోడౌన్లు నిర్మిస్తుంది. వాటిని 45 సంవత్సరాల లీజు ప్రాతిపదికన హస్తగతం చేసుకొని వ్యాపారం చేసుకుంటుంది. అద్దెల ద్వారా లభించిన నికర ఆదాయంలో ఐదు శాతం వాటా మాత్రమే సిడబ్ల్యుసికి వస్తుంది. తతిమ్మా 95 శాతమూ నైట్‌ఫ్రాంక్ కైవసం చేసుకుంటుంది. దీనికి బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ అని ముద్దు పేరు పెట్టారు. విలువైన భూములేమో సిడబ్ల్యుసివి, ఆదాయమేమో ప్రైవేటు సంస్థది. సొమ్మొకడిది సోకొకడిది అంటే ఇదేనేమో ! వినియోగదారులు, ఆహారం, ప్రజాపంపిణీ మంత్రిత్వశాఖ పరిధిలోనిది సిడబ్ల్యుసి. ప్రత్యేక చట్టం ద్వారా 1962లో నెలకొల్పిన సిడబ్ల్యుసికి దేశ వ్యాప్తంగా 104 లక్షల సామర్థ్యం కలిగిన 458 గిడ్డంగులున్నాయి. అవి కాకుండా 19 రాష్ట్రాల వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ల కింద 50 శాతం షేర్‌పై 439 లక్షల టన్నుల కెపాసిటీ కలిగిన గోడౌన్లున్నాయి. గిడ్డంగుల్లో ఆహార ధాన్యాలను నిల్వ చేసేందుకు తొలి ప్రాధాన్యమివ్వాలి. ఆ తర్వాత ప్రభుత్వరంగ సంస్థల సరుకుల నిల్వలకు అనుమతించాలి. అనంతరమే ప్రైవేటు సంస్థలకు అద్దెలకివ్వాలి. ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానాలను ఎప్పుడైతే అమలు చేయనారంభించాయో ఈ ప్రాథమ్యాల్లో మార్పులు రాసాగాయి. చివరికి పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే ఆహార ధాన్యాల నిల్వలకు ఖాళీ లేదంటూ ప్రైవేటు సంస్థల వస్తువులు నిల్వ చేసే వరకు వచ్చింది. మోడీ సర్కారు మరో అడుగు ముందుకేసి మోనిటైజేషన్ పైప్‌లైన్‌లో సిడబ్ల్యుసిని చేర్చింది. అందులో భాగంగా గోదాముల ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం దూసుకెళుతోందని తాజాగా నైట్‌ఫ్రాంక్‌తో కుదుర్చుకున్న ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) ఒప్పందం ద్వారా రూఢ అవుతోంది. ప్రభుత్వరంగ సంస్థలకు దేశ వ్యాప్తంగా ఉన్న అత్యంత విలువైన భూములపై కార్పొరేట్ల కన్ను పడింది. ఆ భూములను మోడీ సర్కారు తమకు అనుకూలమైన సంస్థలకు ధారాదత్తం చేసే ప్రణాళికే మోనిటైజేషన్ అని వేరే చెప్పనవసరం లేదు. సిడబ్ల్యుసికి వివిధ రాష్ట్రాల్లో 572 ఎకరాల ఖాళీ భూములున్నాయి. వాటిలో 344 ఎకరాలను అమ్ముకొని నిధులు సమీకరించడం కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్టులో నైట్‌ఫ్రాంక్ సంస్థ రూ.రెండు వేల కోట్లకుపైన పెట్టుబడులు పెడుతుందంటున్నారు. గతంలో గోదాముల నిర్వహణ బాధ్యత సిడబ్ల్యుసి, ఎస్‌డబ్ల్యుసిలకు ఉండేది. ఇప్పుడు భూములను, భవనాలను, వాటిలో అద్దెల నిర్ణయం, అన్నింటిపైనా ప్రైవేటు సంస్థలకు ఆధిపత్యం, అధికారం వస్తుంది.

## ఈనెల 20న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే సమావేశాన్ని జయప్రదం చేయండి



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్ మాట్లాడుతు త్వరలో రాబోతున్న కొత్త పార్టీ విస్తృత స్థాయి సమావేశం విజయవాడ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో ది 20-11-23.న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగుందని పార్స్ సభ్యులందరిని పేరుపేరునా ఆహ్వానిస్తున్నామని తెలియజేస్తున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు బహుజన ఐ.ఆర్.ఎస్ వీ.ఆర్.ఎస్ మరియు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అడ్వైజరి బోర్డ్ చైర్మన్ స్టేట్ స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు తట్టి అర్జున్ రావు స్టీరింగ్ కమిటీ ఉపాధ్యక్షులు కటికల రవికుమార్ షేక్ కరీముల్లా ఈ సమావేశంలో పాల్గొంటారని పార్స్ సభ్యులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సభ్యులు మరియు అన్ని కుల సంఘాల సభ్యులు ఈ సమావేశాన్ని జయప్రదం చేయాల్సిందిగా పార్స్ స్టేట్ కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్ పిలుపునిచ్చారు.

# గ్రంథాలయాలతో మానసిక విజ్ఞానం, వికాసం



నరసాపురం, నవంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) :బాలల విజ్ఞానానికి, మానసిక వికాసానికి గ్రంథాలయాలు దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, శాసన సభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. జాతీయ 56 వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని సర్ ఆర్థర్ కాటన్ పార్కులో మంగళవారం బాలల దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 14 నుండి 20 తేది వరకు గ్రంథాలయ వారోత్సవాలు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరించుకొని దేశవ్యాప్తంగా బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నమని ఆయన ఆశయ సాధనలో ప్రతి ఏటా గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని పుస్తకాలు మేధాశక్తికి సంపదలాంటివని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివి పరిజ్ఞానాన్ని, విజ్ఞానాన్ని పెంపొందించు కొని సమాజానికి ఉపయోగపడాలని ఆయన కోరారు. పిల్లల భవిష్యత్తు విద్యకు ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుందని స్కూళ్లు, కాలేజీలను పెద్దఎత్తున అభివృద్ధి చేస్తుందని ఆయన తెలిపారు. పేదరికంతో ఇబ్బంది పడకుండా ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ప్రభుత్వం విద్య కోసం ప్రధాన భూమిక పోషిస్తుందని ఆయన అన్నారు. ఇంగ్లీషు చదువు కోవాలని ఇంగ్లీష్ మాధ్యమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం మంచి పరిణామమని అన్నారు. అనంతరం 56,వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, శాఖా గ్రంథాలయం అధ్యక్షులు పి. ఎన్ త్రినాథ్, ఉపాధ్యక్షులు సుధీర్ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు



గుడివాడ : షా గులాబ్‌చంద్ ప్రధమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో 56వ గ్రంధాలయ వారోత్సవాలను మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, మంగళవారం ప్రారంభించారు. తొలుత దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, చిత్రపటానికి కమిషనర్ మురళీకృష్ణ పూలమల వేసి నివాళు ్ళ అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అక్షర జ్ఞానం కలిగి ఉండాలని, గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలలో యువత, ప్రజానీకం పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విచిత్ర వేషధారణలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో తెలుగుభాష వికాస సమితి సమన్వయకర్త డి.ఆర్.బి ప్రసాద్, గ్రంథాలయ అధికారి బిరం వెంకటరమణ, సభ్యులు అవిరినేని వెంకటేశ్వరరావు, ఉరిటి రామారావు, గ్రంధాలయ సిబ్బంది టి.ప్రవల్లిక, ఆశాజ్యోతి, సునీత తదితరులు పాల్గొన్నారు. రాజేంద్రనగర్‌లోని గ్రంధాలయంలో 56వ గ్రంధాలయం వారోత్సవాలు సందర్బంగా స్థానిక రాజేంద్రనగర్‌లో తొలుత బాలల దినోత్సవాన్ని నిర్వహించి నెహ్రా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వహులు పి.శాంతి, జోగా నాగేశ్వరరావు, దుడ్డు చిన్నా, అర్జ ప్రసాద్, కోన రామరావు. అట్లూరి తిరుమలరావు, అవిరినేని వెంకటేశ్వరరావు,సభ్యులు ఎస్.ఆదిలక్ష్మి. వై.సరోజ. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల లబ్ధిదారులు ఎప్పటి నుండి బ్యాంక్‌లకు డబ్బు చెల్లించాలి: టిడిపి నాయకుడు వెనిగండ్ల



గుడివాడ : టిడ్కో గృహల విషయంలో లబ్ధిదారులు తీసుకున్న రుణాలు ఎప్పటి నుండి బ్యాంక్‌లకు కట్టాలో తెలియక, కొన్ని చోట్ల బ్యాంకులు గృహలను స్వాదీనం చేసుకుంటున్నట్లు నోటిసులు వస్తునయని వీటి విషయంలో గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని క్లారిటి ఇవ్వాలని టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము ప్రశ్నించారు. మంగళవారం రాజేంద్రనగర్‌లోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రప్రభుత్వం సహకరంతో టిడ్కొ గృహలను తీసుకు వచ్చారన్నారు. 80శాతం పూర్తి చేసి లబ్ధిదారులకు ప్లాంట్‌లను కేటాయించడం జరిగిందన్నారు. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభ్వుత్వం రంగులు మర్చటానికి 4సంIIలు విగ్రహాలు పెట్టుకోవడానికి 6నెలలు కేటాయించడం జరిగిందన్నారు. టిడ్కో గృహలకు కనీస అవసరమైన నీరు, డ్రైనేజీ వ్యస్థలు కూడ ఏర్పాటు చేయకుండా గృహలను ఇవ్వడం జరిగిందన్నారు. 8912 మంది ఉండే అపార్టుమెంట్‌లో కనీసం నీటిని అందించే నీళ్ళ ట్యాంక్‌ను కూడ ఇప్పటి వరకు పూర్తి చేయాలేదన్నారు. ముఖ్యమంత్రి వచ్చినపుడు అయిన ఖర్చు, లబ్ధిదారుడు ఎప్పటి నుండి బ్యాంక్‌లను వాయిదాల పద్ధతిని శేత్ర పత్రాం రూపంలో తెలియజేయాలన్నారు. లబ్ధిదారులకు కొన్ని ప్రాంతాలలో స్వాదీనం చేసుకుంటున్నట్లు బ్యాంక్‌లు నోటిసలు పంపిస్తునాయాని వాటిని దృష్టిలో పెట్టుకుని స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు క్లారిటి ఇవ్వలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ కైలే సుబ్బారావు, నాయకులు షేక్ ఇబ్బహీం, గద్దం ప్రకాష్‌దాసు, సాంబయ్య, బొంబాబు శ్రీను, ఏసుపాదం, ఇమ్మానుయేల్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణయాదవ సేవ సంఘంచే చిన్నారులకు స్టేషనరీ పంపిణి



గుడివాడ : స్థానిక గీతభవన్ రోడ్డులోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ సభ్యులు ఉప్పల వెంకటేశ్వరరావు జ్ఞాపకార్ధం ఉప్పల ప్రజ్ఞతేబాబు సహకారంతో విద్యార్థులకు స్టేషనరీ అందించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ స్టేడియం కమిటి సభ్యుడు కిలారపు రంగప్రసాద్ పాల్గొని విద్యార్థులకు స్టేషనరీ అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను స్పూర్తిగా తీసుకొని పలువురు ముందుకు రావలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షుడు పుట్టి హరికుమార్, సభ్యులు బొగ్గవరపు తిరుపతయ్య, మాకుల సత్యం, కుంభం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తకు 50 వేల చెక్కు అందజేత



ఉండి, నవంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉండి నియోజకవర్గం కాళ్ళ మండలంలోని కాళ్ళ గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త పొట్టిపోతుల మురళీకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండడంతో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆయనకు పంపిన యాభై వేల రూపాయల చెక్కును జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు కనకరాజు సూరి, ఉండి నియోజకవర్గ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు, కాళ్ళ మండల అధ్యక్షుడు ఎరుబండి రామాంజనేయులు, మండల యూత్ అధ్యక్షుడు మేక కాళీ చరణ్ ల సమక్షంలో మురళీకృష్ణకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కనకరాజు సూరి, జుత్తిగ నాగరాజులు మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న కార్యకర్తలకు జనసేన పార్టీ ప్రమాద సమయాల్లో అండగా ఉంటుందని అందులో భాగంగా జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం నమోదు చేసుకున్న కార్యకర్తకు 50 వేల రూపాయలు చెక్కును పార్టీ అందించిందని తెలిపారు. క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసి ప్రమాద బీమా రావడానికి కృషి చేసిన క్రియాశీల కార్యకర్త ఆరేటి దిలీప్ ను వారు అభినందించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ కోసం కష్ట పడిన తనలాంటి కార్యకర్తకు ప్రమాద సమయంలో అండగా నిలబడి ఇంతటి భరోసా కల్పించిన పవన్ కళ్యాణ్ కు భీమా సొమ్ము రావటనికి కృషి చేసిన నాయకులకు, ప్రమాద సమయంలో వైద్య ఖర్చులకు సహాయం అందించిన కాళ్ళ క్రేజీ గ్రూప్ మిత్రులకు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ఓగిరాల రాజేష్, ప్రధాన కార్యదర్శిలు ఇర్రింకి జగన్, ఆరేటి దిలీప్, కోటికలపూడి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమం



కడప జిల్లాబద్వేల్ : ఉదయం స్థానిక బద్వేల్ పట్టణంలోని త్యాగరాజ కాలనీలో ఎం.వి.ఆర్ గ్రూప్ వృత్తిబడి చేతివృత్తుల శిక్షణాలయం వారి సహకారంతో సంఘమిత్ర సంఘం వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్ పార్టీ 18 వ వార్డు ఇన్చార్జి మాచుపల్లి రజినీకాంత్ కౌన్సిలర్ వెంకటసుబ్బమ్మ పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా సంఘమిత్ర సంఘం వ్యవస్థాపకుడు సద్దుల పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎం విఆర్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో గ్రూప్ ఆఫ్ ఎం వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్మాల్ స్కేల్ యూనిట్ స్కేల్ యూనిట్ వారి ఆధ్వర్యంలో వేలమంది మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళలకు చేయూతన అందించి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని శిక్షణ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు























# సామాజిక సాధికారిక బస్సు యాత్రను విజయవంతం చేయండి

## ఈనెల 20వ తేదీన నరసరావుపేటలో బస్సు యాత్ర

## నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబరు 14 (ప్రజాపాలన ప్రతినిధి.): ఈనెల 20వ తేదీన నరసరావుపేటలో జరిగే సామాజిక సాధికారిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నరసరావుపేటలోని వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నారే తప్ప వారిని ఏ ప్రభుత్వం ఆదుకోలేదని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజకీయంగా 50% ఇచ్చి రాజకీయంగా వారిని అభివృద్ధి పరిచారని అన్నారు .మునిసిపల్ చైర్మన్ గాను ,మార్కెట్ యార్డ్ చైర్మన్ గాను, అన్ని పదవులలో 50% ఇచ్చి రాజకీయంగా ఆదుకున్నారని అన్నారు. ఎస్సీలకు ఐదు మంత్రి పదవులు ఇచ్చారని ఎస్టీకి మంత్రి పదవి ఇచ్చారని ఎమ్మెల్సీలుగా ఇచ్చారని అన్నారు. ముస్లింలకు ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చిన ఘనత జగన్ కే దక్కుతుందని అన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం ఈయన విధంగా జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఆదుకున్నారని అన్నారు. ఈ నెల 20వ తారీఖున జరిగే సామాజిక సాధికారిక బస్సు యాత్రను జయప్రదం చేయాలని అన్నారు. ఉదయం నరసరావుపేట నియోజకవర్గం బసికాపురం నుండి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని , ఎస్ఆర్కెటి కాలనీ వద్ద నుండి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు మల్లమ్మ సెంటర్ మీదుగా పల్నాడు రోడ్ లో సభ జరుగుతుందని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు మహిళా నాయకులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి సుమారు 20వేల మంది హాజరవుతున్నట్లుగా తెలిపారు ఈ కార్యక్రమానికి మంత్రి రజిని, ఆదిమల సురేష్, వేంరుగా నాగార్జున మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు

## వైయస్ఆర్ భీమా నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ నవంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలోని 2 వార్డు అశోక్ నగర్ కు చెందిన బేరోతుల ఆదినారాయణ గత 2 నెలల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందటంతో వైయస్ఆర్ భీమా కింద మం జూరైన రూ. 5 లక్షల నగదును శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మంగళవారం వా రి కుటుంబ సభ్యులకు అందజేశారుఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు, తదితరులు పాల్గొన్నారు

## రోడ్ల మరమ్మతులు చేపట్టిన జనసేన నేతలు




నరసాపురం, నవంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం కొప్పర్రు గ్రామంలోని పీతలవాని గరువు నుండి పంటకాలువ వరకూ ఉన్న ప్రధాన రహదారి మొత్తం గుంతలతో అధ్వానంగా తయారై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పీతలవాని గరువు, కొత్తపేట, అరుంధతి పేటలలో ప్రజల కష్టాలను తీర్చేందుకు జనసేన నాయకులు నడుం కట్టారు. అధ్వాన రహదారితో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు వర్ధనపు వర ప్రసాద్ సహకారంతో మంగళవారం రహదారి మరమ్మత్తు పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వర్ధనపు వర ప్రసాద్, ఆకన చంద్రశేఖర్, వలవల నాని, బందెల రవీంద్ర, గంటా కృష్ణ, వట్టిప్రోలు సతీష్, ఇంటి మురళి, యడ్లపల్లి మహేష్, రావూరి సురేష్, పోలిశెట్టి గణేశ్వరరావు, పిప్పళ్ల సత్యనారాయణ, ముక్కు తాతాజీ, పోలిశెట్టి వాసు, కుసుమ కిరణ్, నాగరాజు, సోలోమాన్, వర్ధనపు పండు, కప్పల నిఖిల్, పోలిశెట్టి సత్యసాయి పెద్ద సంఖ్యలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు, వీరమహిళలు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## చదువు ద్వారానే ఉన్నత స్థానాలకు ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు




నందిగామ నవంబర్ 14 ప్రజా పాలన ప్రతినిధి పట్టణంలోని గ్రంథాలయ శాఖలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభిం చారు ముందుగా బాలల దినోత్సవం సందర్భంగా భా రత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా ముచ్చటిం చా రుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమం త్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గ్రంథాలయాల్లో డిజిట లైజేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారని.. గ్రంథాలయాల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి పుస్తక పాఠ కుల కోసం ప్రత్యేక వసతులను కల్పిస్తున్నారన్నారు. విద్యార్థిని విద్యార్థులుగా మీరు నిత్యం గ్రంథాలయా నికి వెళ్తూ విజ్ఞానం పెంచుకోవాలని, ఒక గ్రంథాలయం దగ్గరికి వస్తే నమ్మకమైన మేధోభరితమైన సమాచారం పుస్తకాల్లోనూ పత్రికల్లోనూ లభ్యం అవుతుందని చెప్పారు. బాబాసాహెబ్ అంబేద్కర్ గ్రంథాలయాలలో పుస్తకాలు చదివి ప్రపంచంలోనే గొప్ప మేధావిగా ప్రసి ద్ధి పొందాడని అలా అందరూ ఆయన అడుగుజా డ ల్లో చదువుకొని గొప్పవాళ్లు కావాలని ఆశిస్తున్నాన న్నారు. విజ్ఞానం ఏ ఒక్కరి సొత్తు కాదు అది చదువు కున్న వారికి మాత్రమే సొంతమని తెలిపారు. తల్లి దండ్రులు, అధ్యాపకులు విద్యార్థులకు విద్యతో పా టు విజ్ఞానాన్ని అందించేందుకు కొంత సమయం పు స్తకాలు చదివించే విధంగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానికప్రజాప్రతినిధులు,గ్రంథాలయ శాఖ అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయండి: ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ నవంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి ఈనెల 17వ తారీఖున జరగబోయే సామాజిక సాధికార బ స్సు యాత్రను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు ప్రజలకు ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ పి లు పునిచ్చారు ఈ కార్యక్రమంలో భాగంగాగాంధీ సెంటర్ లో బస్సు యాత్ర సభా వేదిక ఏర్పాటు ఏర్పాటు పను లను పరిశీలించారు పట్టణంలోని గాంధీ సెంటర్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారునందిగామ చరిత్రలో నిలిచిపోయేలా సామా జిక సాధికార బస్సు యాత్ర నిర్వహిస్తాం.దాదాపు 10 వేల మందితో బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నామ న్నారు బస్సు యాత్ర విజయవంతానికి ప్రతి ఒక్కరు తన వంతు బాధ్యతగా సహకరించాలన్నారుఈ కా ర్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పా ల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు




కారంపూడి...నవంబర్14...ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణం లో నీ దాచేపల్లి రోడ్ లోని సిబిన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నందు శ్రీ వివేకానంద హై స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కారంపూడి మండల విద్యాశాఖ అధికారి టీ.రవి కుమార్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలకు హాజరుకావాలని,క్రమశిక్షణ కలిగి ఉండాలని, విలువలతో కూడిన విద్యను విద్యార్థులంతా నేర్చుకోవాలని వారు కోరారు. అనంతరం ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్.విశాలాక్షి.వ్యాయామ ఉపాధ్యాయుడు కే. ప్రవీణ్, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 18వ తేదీన బీసీల అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం




బాపట్ల జిల్లా ప్రజపాలన నవంబర్ 14: స్థానిక బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ లో బాపట్ల, రేపల్లె, వేమూరు, చీరాల, పర్చూరు, అద్దంకి, సంతనూతలపాడు నియోజవర్గాల నుండి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ,భారతీయ జనతా పార్టీ, సిపిఐ పార్టీ, సిపిఎం పార్టీ,బి ఎస్ పి పార్టీ, నవతరం పార్టీ, జై భీమ్ పార్టీ,సమాజ్ వాద్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ మరియు ఇతర పార్టీలు, అన్ని ప్రజా సంఘాలు, కుల వృత్తుల సంఘాలతో, బీసీ అఖిలపక్ష సంఘాలతో బీసీల అఖిలపక్ష సమావేశం ఈనెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు బాపట్ల జమ్ములపాలెం ఫ్లైఓవర్ డౌన్ వద్ద గల ఎమ్మెస్సార్ కళ్యాణమండపం నందు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి సభధ్యక్షులుగా రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ , మరియు ముఖ్య అతిథిగా కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మచిలీపట్నం మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణ పాల్గొనేదరు. కావున ఈ కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా అన్ని పార్టీల ముఖ్య నాయకులు కుల సంఘ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కేతారపు జనార్దన్ రావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ది .వి రాంబాబు, బీసీ సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయన ప్రసాదరావు, బాపట్ల బీసీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు విచారపు మునేశ్వరరావు , బాపట్ల జిల్లా పద్మశాలి సాధికార సమితి కన్వీనర్ అవ్వరు సాంబయ్య, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పరిస రమేష్, స్టేట్ బీసీ సెల్ కార్యదర్శి పులిమి శివకుమార్, చీరాల నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు మద్దిన వెంకటేశ్వరరావు, బాపట్ల పట్టణ అధ్యక్షులు గోలపల శ్రీనివాస్, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటరావు, బాపట్ల పట్టణ బిసి సెల్ అధ్యక్షులు సురగాని శేఖర్, బాపట్ల నియోజకవర్గం బీసీ సెల్ అధికార ప్రతినిధి తాత చినబాబు, చీరాల మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు విన్నకోట జగదీష్ , సురగని మురళి తదితర నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ది ఐ స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 14: ఆనందపురం మండలం బంటుపల్లి కల్లాలు రోడ్లో ఉన్నటువంటి ది ఐ స్కూల్ ప్లే స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ క్రీడాకారులు స్కై మార్షల్ ఆర్ట్స్ 37 నేషనల్ గేమ్స్ విజేత పోతిన ప్రవీణ్, అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన గొలగాని దినేష్, వృక్ష ఫౌండేషన్ అధ్యక్షులు,ది ఐ స్కూల్ డైరెక్టర్ కాకర సురేష్ కుమార్ పాల్గొన్నారు.ఈ మధ్యకాలంలో జాతీయ అంతర్జాతీయ పోటీలలో గెలుపొందిన ఇద్దరు క్రీడాకారులకు మోమెంటో తో సన్మానించారు .ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత రాణించాలని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.ఇప్పుడున్న యువతకు పిల్లలకు మీరంతా స్ఫూర్తిదాయకమని కొనియాడారు.బాలల దినోత్సవ సందర్భంగా పిల్లలు అందరికీ ఆట పోటీల్లో గెలుపొందిన వారికి మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుప్ప లహరి, స్కై మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి లెంక అప్పల రాము, వైస్ ప్రెసిడెంట్, బొద్దప్పు బంగారు రాజు, దినేష్, గొల్లగాని శ్రీను, ఉపాధ్యాయులు యువకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విశ్వభారతిలో ఘనంగా బాలల దినోత్సవం



గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్‌లోని విశ్వభారతి విద్యాసంస్థలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక విశ్వభారతి స్కూల్‌లో చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ అధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన బాల్యంలో చాచా నెహ్రూను చాలా దగ్గరగా చూడడం జరిగిందన్నారు. నెహ్రూకి పిల్లలతో ఉన్న బాంధవ్యం చాలా గొప్పదన్నారు. తొలత చిన్నారులను మేళాలతో, పూలతో స్వాగతం పాలికారు, అనంతరం వివిధ ఆటల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిన్సిపల్ రాధ, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు సింహాచలం




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 14: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం స్థానిక మున్సిపల్ హై స్కూల్ భీమునిపట్నం నందు ఈరోజు బాలల దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవించుకోగా. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు చెట్టి. సింహాచలం మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ యొక్క చరిత్రను వివరిస్తూ ఆయనంతటి గొప్ప వ్యక్తులుగా విద్యార్థులు అందరూ ఎదగాలని కోరుకున్నారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు , వక్తృత్వ పోటీలు, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులు ప్రధానోపాధ్యాయులు వారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నయీమ్, సుజాత కుమారి, అల్లాడి శ్రీనివాసరావు, ఇమంది వెంకటరావు, ఆల్తి రామకృష్ణ, కేటీవీ లక్ష్మి, అశోక్, సి.ఆర్.పి వంశీధర్ మొదలైన వారు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ పాఠశాలలో బాలల దినోత్సవం.




గుంటూరు జిల్లా .గుంటూరు .నవంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి.): గుంటూరు, ఎల్ ఐసి కాలనీలోని విజ్ఞాన్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు.. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. ముందుగా జవహర్లాల్ నెహ్రూ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరు అయిన గుంటూరు లో మానసిక వైద్యురాలు మోడేపల్లి సీతామహాలక్ష్మి మాట్లాడుతూ.. జీవితంలో ఆటంకాలు, అపజయాలు ఎదురైనప్పుడు క్రుంగిపోకుండా వాటిని సవాళ్ళుగా స్వీకరించి ముందుకు సాగాలని వివరించారు. విజ్ఞాన్ సంస్థల అధినేత డా. లావు రత్తయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటుగా, సామాజిక దృక్పథంతో అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి.. బహుమతులు ప్రధానము చేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్స్ జోనల్ ఇంచార్జి అనురాధ పాల్గొన్నారు

## బాలల దినోత్సవ కార్యక్రమం




కడప జిల్లా బ్రహ్మంగారి మఠంప్రజాపాలన ప్రతినిధి : నాగిశెట్టి పల్లె పంచాయతీలోని నంది పల్లె సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బాలల దినోత్సవం కార్యక్రమాన్ని స్కూల్ యాజమాన్యం ఘనంగా నిర్వహించారు,ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్కూల్ కరస్పాండెంట్ తలారి బాలరాజ్, ఫాదర్ బాల సుందరం, పాల్గొనడం జరిగింది,అనంతరం ,ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులు విద్యార్థి విద్యార్థినులను ఆశీర్వదించారు,విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రదర్శించిన సంస్కృత కార్యక్రమాలు అందరిని అలరించాయి, ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ప్రతిభ లేదా మనల్ని ఒకరికొకరు భిన్నంగా చేసే కలలు ఉంటాయని బహుశా మీరు డాక్టర్, శాస్త్రవేత్త, కళాకారుడు, ఉపాధ్యాయుడు లేదా మరేదైనా మీ కల ఏమిటో పట్టింపు లేదని, కలలు కనే హక్కు మీకు ఉంది మరియు ఆ కలను నిజం చేసుకునే అవకాశం మీకు ఉందని గుర్తుంచుకోవాలని, ఆయన కోరారు. కలలు స్వయంగా నెరవేరవు. వాటి కోసం మనం పని చేయాలి. మనం చదువుకోవాలి, నేర్చుకోవాలి, ఎంత కష్టంగా అనిపించినా వదులుకోకూడదు న్నారు. ఒక చిన్న మొక్క అందమైన పువ్వుగా ఎదగడానికి నీరు, సూర్యరశ్మి మరియు సంరక్షణ అవసరం అయినట్లే, మన పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి మనకు మద్దతు మరియు సరైన అవకాశాలు అవసరమని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పేరెంట్స్ చిల్డ్రన్స్ పాల్గొన్నారు,

## వివేకానంద విద్యాసంస్థల ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: నవంబర్ 14 పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకుని నిర్వహించే బాలల దినోత్సవాన్ని జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో గుర్రంపాలెం రోడ్డులో పామాయిల్ తోటలో కార్తీక వన సమారాధన నిర్వహించారు. తొలుత నెహ్రూ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నెహ్రూ గారి జీవిత విశేషాలు, బాలల దినోత్సవ విశేషాలు తెలియజేసారు. బాల్యం చాలా విలువైనది అని, పిల్లలు బాల్యాన్ని చక్కగా ఆస్వాదిస్తూ చదువుకొని ఉన్నత స్థితికి చేరాలన్నారు. బాల్యం మరల తిరిగి రానిదన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని దేశ భవిష్యత్ పిల్లల సక్రమమైన ఎదుగుదల మీదే ఉందని అన్నారు. ఉసిరి చెట్టుకు పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలు ఆట పాటలతో ఆనందంగా గడిపారు, పలు సాంస్కృతిక ప్రదర్శనలు పిల్లలు ప్రదర్శించారు.

## విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందిన, మనము సమాచారం కోసం ఎంతగా ఇంటర్నెట్ ఉపయోగిస్తున్న పుస్తక పఠనం చాలా ముఖ్యమైందని,పిల్లలు పుస్తక పఠనం అలవర్చుకోవాలి ప్రముఖ విద్యావేత్త ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట శాఖా గ్రంథాలయంలో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ప్రతి విద్యార్థి పుస్తకాలను ప్రేమించాలని, పుస్తకాలలోనే సమాచారం కరెక్ట్ గా ఉంటుందని, ఇంటర్నెట్ లో సమాచారం వేరెవరో పెట్టిందేనని అందులో సమాచారం ఎంతవరకు నిజమో మరల సరి చూసుకోవాలన్నారు. మాజీ రాష్ట్రపతి, మిసైల్ మాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం గారు పుస్తకాలను ప్రేమించారని, ఆయన చనిపోయే నాటికి ఆయన ఆస్తి బట్టలు 4 జతలు అయితే పుస్తకాలు 2500 పైగా ఉన్నాయన్నారు. ప్రతి విద్యార్థి ఇంటిలో ఒక పర్సనల్ లైబ్రరీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ ఉదయ భాస్కరరావు,రిటైర్డ్ ఎంప్లాయిస్ మారిశెట్టి వీరభద్రరావు,చంద్రమౌళి శాస్త్రి,మల్లేశ్వరరావు,తోలేటి సూర్యనారాయణ,పలువురు విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ ప్రాంగణంలో ఘనంగా బాలల దినోత్సవం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ ప్రాంగణంలో జాతీయ బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత ప్రీ ప్రైమరీ చిన్నారులు విచిత్ర వేషాధారణలతో దేశ నాయకులుగా పాల్గొని అందర్నీ అలరించారు.ముందుగా శ్రీ ప్రతిభ విద్యాలయ చైర్మన్ దాసం వరలక్ష్మి మాట్లాడుతూ భారత దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున నెహ్రూకు పిల్లల్లో ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుగుతుందని తెలియజేశారు.శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని చాచా నెహ్రూ అనేవారని దేశ స్వాతంత్రం కోసం అవిశ్రాంతంగా కృషి చేసి,బ్రిటిష్ పాలకులు వెళ్లిపోయిన తర్వాత భారతదేశ అభ్యున్నతికి ఎంతగానో సేవలందించారని,పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారని తెలియజేసి,క్రీడల్లో పాల్గొని విజయం సాధించినవారికి మరియు విచిత్ర వేషాధారణలతో పాల్గొన్న చిన్నారులకు బహుమతి ప్రధానం చేశారు.

ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ మన దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ దేశానికి ఎక్కువగా ప్రధానిగా సేవలందించింది ఆయనే అని,బ్రిటిష్ కాలంలో చతికిల పడ్డ దేశాన్ని తనదైన దార్శనికత, ముందుచూపుతో పురోగతి దిశగా నడిపించారని తెలియజేశారు. నెహ్రూ రాసిన ఉత్తరాలు నేటి తరానికి పాఠాలు అయ్యాయని, ఆయన చెప్పిన మంచి మాటలు మనం ఎప్పటికీ ఆచరించదగినవని,పిల్లలు కూడా పండిట్ నెహ్రు అంటే ప్రేమతో ఉండేవారని,ముద్దుగా చాచా నెహ్రూ,చాచాజీ అని పిలుచుకుంటారని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగేశ్వరావు చెప్పారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకి,తల్లిదండ్రులు అందరికీ కృతజ్ఞతలు మరియు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. చివరగా వందన సమర్పణ ప్రీ ప్రైమరీ ఇంఛార్జ్ సుజాత చేశారు. ఈ కార్యక్రమం జాతీయ గీతం జనగణమనతో ఘనంగా ముగిసినది.

## అభివృద్ధి కరువైన బూరుగుపూడి గ్రామం...

### గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.: ఒక్క ఛాన్స్ ఇవ్వండి అభివృద్ధి చేస్తామని చెప్పి టిడిపి అధికారంలో ఉండగా జ్యోతుల నెహ్రూ చేసిన అభివృద్ధి తప్ప మళ్లీ బూరుగుపూడి గ్రామాన్ని పట్టించుకున్న వారు లేరని గ్రామాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో వుంచారని క్లస్టర్ ఇంచార్జ్ పాఠం శెట్టి మురళీకృష్ణ, కిర్లంపూడి మండలం టిడిపి ఉపాధ్యక్షులు పాఠం శెట్టి రవి, నాయకులు కుంచే తాతాజీ అన్నారు. కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో లిబాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలిలి కార్యక్రమా%శీ% నిర్వహించారు. ఇంటింటికి తిరిగి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, సంతకాలు చేసిన ష్యూరిటీ బాండ్లను, పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పేరిట ప్రజలను స్థానిక ఎమ్మెల్యే మోసం చేశారని అన్నారు. గడిచిన 54 నెల కాలంలో గ్రామం గురించి పట్టించుకోవడంలేదని అన్నారు. గ్రామంలో సమస్యలు తిష్ట వేసుకుని వున్నాయని పట్టించుకునే నాధుడే కరువయ్యారని వారు ఆరోపించారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా, జ్యోతుల నెహ్రూని ఎమ్మెల్యేగా, తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన ఆవశ్యకత, అవసరం ఎంతైనా వుందని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కర్ణాకుల పెద్దకాపు, పాఠం శెట్టి నాగేశ్వరరావు, పాఠం శెట్టి కొండరాజులు, బాలుకుల సుబ్బారావు (చిన్నోడు), కొప్పన పెద్దకాపు, నాని మహేష్, పాఠం శెట్టి సూరిబాబు, అడపా గణేష్, బో డ్డపాటి వీరబాబు, ఐటీడీపీ బోదిరెడ్డి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ నీ ఆయుధమైతే విజయం నీకు బానిస అవుతుంది..



కలసపాడు ప్రజాపాలన ప్రతినిధి:...కలసపాడు నేటి సమాజంలో విద్యార్థులందరూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించినట్లయితే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు వస్తుంది.“శ్రమ నీ ఆయుధమైతే విజయం నీకు బానిస అవుతుంది” అని కలసపాడు సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ చిత్తా రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం బాలల దినోత్సవ సందర్భంగా ఆయన విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ, కృషి,పట్టుదల, క్రమశిక్షణ, ఉంటే ఏమైనా సాధించవచ్చని ఆయన అన్నారు. విద్యార్థులు ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులకు వినయ విధేయతలు కలిగి ఉండే విధంగా జీవించాలని అన్నారు. ఈరోజు మన భారత మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదిన శుభ సందర్భంగా దేశమంతా నవంబర్ 14 బాలల దినోత్సవ దినంగా కొనియాడుతున్నారు. వీరికి పాఠశాలలో ఆటలు పోటీలు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటుచేసి గెలుపొందిన వారికి బహుమతులను కూడా పంచారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి లు పార్టీ ముండ్లపాటి ప్రసాద్ రావు, కోమలా మేరి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, స్పోకెన్ ఇంగ్లీష్ మాస్టర్ రమేష్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరోగ్యమాత ప్రతిష్ఠోత్సవం



బద్వేలు నవంబర్ 14 ఆరోగ్యమాత మనందరిని సకల కీడులు , అపాయములు అనారోగ్యాల నుండి నిత్యం కాచి కాపాడుతుందని, ఆతల్లి మన కుటుంబాలకురక్షణగానిలుస్తుందని,కడప మేత్రాసన అపోస్తులిక పాలన అధికారి రెవ బిషప్ డాక్టర్ గాలి బాలి అన్నారు.బద్వేల్ దగ్గర ఉన్న ఎల్లుగారి పల్లెలోఆరోగ్యమాత స్వరూపాన్ని ,మంటపాన్ని ప్రారంభించారు ముఖ్య అతిథులు గా విచ్చేసిన ఆయనకు స్థానిక గ్రామంలోని గురువు రెవ ఫాదర్ సల్లా మనోహర్, గ్రామస్తులు జిల్లాలోని గురువులు మఠకన్నెలు అంగరంగ వైభవంగా మేళతాళా లతో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా డా గాలి బాలి మాట్లాడుతూ,ఎల్లు గారి పల్లె గ్రామం నుండి గురువైన సల్ల మనోహర్ ను ఆయన సేవలను అభినందిస్తూ మరియ తల్లి సేవలో వివిధ ప్రాంతాలలో దేశాలలో సేవలు చేస్తున్నారని ఆయన జన్మస్థలమైన ఎల్లుగారి పల్లెలో మరియ తల్లికి కృతజ్ఞతగా ఒక మంటపాన్ని ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలందరికీ దీవెనకరమని ఈ ప్రాంత ప్రజలకు ఆ మేరీమాత రక్షణగా నిలుస్తుందని ఆయన తెలిపారు. సల్ల మనోహర్ మాట్లాడుతూ, స్వగ్రామంలో మరియ తల్లి మంటపాన్ని నిర్మించడమన్నది మరియ తల్లి నా ద్వారా జరిపించిన గొప్ప కార్యమని అత్యంత తక్కువ రోజులలో ఈ పనిని పూర్తి చేయడం మరియ తల్లికే సొంతమని మండపాన్ని నిర్మించుటకు నాకు అనుమతులు మంజూరు చేసిన బిషప్ రెవ డా గాలి బాలి తండ్రి కి కృతజ్ఞతలు తెలిపారుమా ఆహ్వానాన్ని మన్నించి గౌరవ అతిథులు గా సుదూర ప్రాంతాల నుండి వయసును కూడా లెక్క చేయక కార్యక్రమానికి విచ్చేసిన బిషప్ రెవ డా గాలి బాలి, నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్, బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధా, స్థానిక విచారణ గురువు రెవ టి రమేష్, కడప, పోరుమామిళ్ల, పొద్దుటూరు డీన్ కు సంబంధించిన ఎండి ప్రసాద్ రావు, జాలా విజయభాస్కర్, విజయ బాబు, జిల్లాలోని వివిధ గురువులకు అమ్మగార్లకు క్రైస్తవ కతోలిక విశ్వాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాల విద్యార్థినీలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ప్రజా పాలన ప్రతినిధి కడపకడప జిల్లా కడప పట్టణం మున్సిపల్ కార్పొరేషన్ గాంధీ నగర్ పాఠశాలలో పాఠశాల విద్యార్థినీలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీ .సత్య సుజాతమ్మ విద్యార్థుల ను అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో కూడా రానించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని మండల స్థాయి నియోజకవర్గస్థాయి జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక షేక్.రీమ, కే .లోహిత, ఎం.వృష్ణవి, న్.అరిత, జ్.లక్ష్మీ వీరి ఎంపిక కావడంతో చాలా ఆనందంగా ఉందని పిల్లలను ఆశీర్వదించడం జరిగింది ఇన్చార్జి హెచ్ఎం షేక్ అస్రున్ మాట్లాడుతూ చదువుతోపాటు ఆటలు కూడా మంచి ప్రతిభను కనబరిచి స్కూలుకు జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ , పీ.ఈ టి ప్రసాద్ పాల్గొన్నారు

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

కారంపూడి....నవంబర్14...ప్రజాపాలన... ప్రతినిధి....పండిత జవహర్





లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరించుకొని బాలల దొనోత్సవంగా సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒప్పిచర్ల నందు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రమణ లాజర్ , ఎమ్. పి. టి. సి పిన్నెల్లి అనంత రామయ్య, పంగులూరి వెంకట నరసయ్య, ఓగూరి రామయ్య, పిన్నెల్లి వెంకటేశ్వర్లు మాస్టర్, పాశం వీరయ్య,మల్లికార్జున లు మరియు ప్రధానోపాధ్యాయురాలు విజయ లలితా , ఉపాధ్యాయ నీ ఉపాధ్యాయులు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక కార్యమాలతో అలరించారు. తరువాత బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల కు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో విజేతలైన వారికి బహుమతి ప్రధానోత్సవం చేశారు.టి. సి. యస్ లో పనిచేసే చక్రపాణి విద్యార్థుల బహుమతుల నిమిత్తం నాలుగు వేల ఐదు వందల రూపాయలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు 25 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

### మాజీ మంత్రులు దేవినేని ఉమా, ఆనంద్ బా బు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ నవంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి: సోమ వారం కీసర మునేటి దగ్గర ముగ్గురు మృతి చెందిన ప్రాంతాన్ని మాజీ మంత్రి దేవినేని ఉమా నక్క ఆనంద్ బాబు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరిశీలించా



రుమునేటి వద్ద ఇసుకలో బైఠాయించి జగన్మోహన్ రె డ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుల కుటుం బాలకు ప్రభుత్వం తరఫున 25 ప్రకటించి వారినిఅన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఇసుక దోపి డీ వాళ్లే ఈ దుర్ఘటన జరిగిందని ఈ సందర్భంగా వా రు తెలియజేశారు ఈ ఇసుక దోపిడీకి జగన్మోహన్ అ రుణ్ కుమార్, వసంత కృష్ణ ప్రసాద్ సహరిస్తున్న ట్లు వారు ఆరోపించారుఇసుక దోపిడీతో తాడేపల్లికి 40, 000 కోట్లు వెళ్లాయని వారు ఆరోపించారు ఈ కార్యక్ర మంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## హత్తుకునేలా "యానిమల్" మూడో సాంగ్.!




బాలీవుడ్ సూపర్ స్టార్ రణబీర్ కపూర్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా మన టాలీవుడ్ టాలెంటెడ్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తెరకెక్కించిన లేటెస్ట్ సాలిడ్ యాక్షన్ డ్రామా "యానిమల్" కోసం అందరికీ తెలిసిందే. మరి బాలీవుడ్ లో మోస్ట్ అవైటెడ్ గా వచ్చిన ఈ చిత్రం కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తుండగా ఇప్పుడు ఈ చిత్రం నుంచి మేకర్స్ ఇపుడు మూడో సాంగ్ ని అయితే రిలీజ్ చేశారు.మరి ఈ సాంగ్ డెఫినెట్ గా అందరికీ టచ్ అయ్యేలా కనెక్ట్ అయ్యేలా ఉందని చెప్పాలి. మరి తండ్రీ కొడుకుల మధ్య ఉన్న ఎమోషనల్ బంధాన్ని చెప్తూ సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్ ఇచ్చిన ట్యూన్ చాలా బాగుంది. ఇక తెలుగులో కూడా మంచి లిరిక్స్ తో సాంగ్ ఉండడంతో మన వాళ్ళకి కూడా ఈ సాంగ్ ఈజీగా కనెక్ట్ అవుతుంది అని చెప్పాలి. ఇక సాంగ్ లో రణబీర్ కపూర్ మరియు అర్జున్ కపూర్ ల మధ్య బాండింగ్ లో దర్శకుడు చాలా బాగా చూపించాడు. మరి వరల్డ్ వైడ్ గా ఈ డిసెంబర్ 1న రాబోతున్న ఈ చిత్రం ఎలా ఉండబోతుందో చూడాలి.


## బన్నీ రేంజ్ ని టచ్ చేయడం అంత వీజీ కాదు!



బ్రాండింగ్స్ ని ఎండార్స్ చేయడంలో టాలీవుడ్ నుంచి టాప్ లో ఉన్నది ఇద్దరే ఇద్దరు. ఒకరు సూపర్ స్టార్ మహేష్ అయితే ..మరొకరు స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్. ఇద్దరిలో ఒక్కో యాడ్ కి ఎవరు? ఎక్కువ ఛార్జ్ చేస్తా రంటే? మహేష్ పేరే వినిపిస్తుంది. సినిమాల్ని మించిన ఆదాయం బ్రాండింగ్స్ తో ఉంటుంది. ఈ విషయంలో ఇంతవరకూ మహేష్ కి దీటుగా ఏ హీరో లేదు అన్నది వాస్తవం. ఒక్కో ప్రకటనకి కోట్ల రూపా యలు ఛార్జ్ చేస్తారాయన. అయితే తాజాగా మహేష్ కి పోటీగా ఐకార్ స్టార్ అల్లు అర్జున్ సీన్ లోకి వచ్చినట్లు సమాచారం. పాన్ ఇండియాలో పుష్ప విజయం...అదే సినిమాకి గానూ ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకోవడంతో బన్నీ రేంజ్ ఇప్పుడు అంతకంతకు రెట్టింపు అయింది. ఇప్పుడా క్రేజ్ ని తెలివిగా ఎన్ క్యాష్ చేసుకుం టున్నట్లు ప్రచారం సాగుతోంది. బన్నీ ఇప్పుడు ఒక్కో యాడ్ కి కోట్లకు పైగా ఛార్జ్ చేస్తున్నట్లు సమాచారం. అక్షరాల ఒక్కో ప్రకటనకి 6 కోట్ల వరకూ తీసుకుంటున్నట్లు వినిపిస్తుంది. ఇకపై బన్నీ నుంచి ఏ కార్పోరేట్ కంపెనీకైనా యాడ్ షూడ్ కావలంటే అంత మొత్తం చెల్లించుకోవాల్సిందేనని తెలుస్తోంది. బన్నీ ఎండార్స్ మెంట్ విషయంలో చిన్నా..పెద్దా అనే తేడా లేకుండా వచ్చిన ఏ ప్రకటన వదలడు. అన్నింటా బన్నీ కనిపిస్తుంటాడు. అయితే ఇకపై ఆ ఛాన్స్ తీసుకుంటారా? లేక ఛార్జ్ రెట్టింపు అయిన నేపథ్యంలో సెలక్టివ్ గా ఉంటారా? అన్నది తెలియాలి. సాధారణంగా పారితోషికాలకు సంబంధించి మీడియా ప్రచారం ఏది నిజం కాదు. డబ్బు విషయం ఏ హీరో రివీల్ చేయడు కాబట్టి దీన్ని ప్రచారంగానే భావించాలి. మరి ఈ ప్రచారంపై బన్నీ ఏదైనా హింట్ ఇస్తాడేమో చూడాలి. ప్రస్తుతం బన్నీ పుష్ప-2 షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రెండవ భాగంపై భారీ అంచనాలున్నాయి. ఈ సినిమా షూట్ పూర్తిచేసిన వెంటనే మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ ప్రాజెక్ట్ పట్టాలెక్కిస్తాడు.

## వెన్నెల కిషోర్.. ఈసారి స్పై కామెడీ!

కమెడియన్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన స్టార్ ఇమేజ్ ను సంపాదించుకున్న వెన్నెల కిషోర్ ఎన్నో హిట్ సినిమాలలో కీలకమైన పాత్రలలో నటించాడు. ఇక మధ్యమధ్యలో లీడ్ రోల్స్ చేస్తున్న ఈ కమెడియన్ బాగానే ఆకట్టుకుంటున్నాడు. ఇక ఇప్పుడు అతని నుంచి లీడ్ రోల్ లో మరో సినిమా రాబోతోంది. కామెడీతో నడిచే స్పై థ్రిల్లర్‌లు చాలా ఫంకీ వైబ్‌ని కలిగి ఉంటాయి. ఇక ఆ తరహాలోనే వెన్నెల కిషోర్ ఒక సినిమాతో ఆకట్టుకునేందుకు సిద్ధమవుతున్నాడు. హీరోగా వెన్నెల కిషోర్ నటించిన చిత్రం 'చారి 111'. ఇక ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫస్ట్ లుక్ లో చారి అనే ఫంకీ గూఢచారి పాత్రలో కిషోర్‌ని హైలెట్ చేశారు. చేతిలో గన్నుతో తన వేషధారణ మరియు ప్రవర్తనతో విభిన్నంగా కనిపిస్తున్నాడు కిషోర్. ఫంకీ గూఢచారి పాత్రలో డిఫరెంట్ గా ఆకట్టుకోబోతున్నట్లు తెలుస్తోంది. కిషోర్ మంచి నటుడు అని అందరికి తెలిసిందే. ఇక అతని కామెడీ టైమింగ్ ఈ స్పై థ్రిల్లర్‌లో క్లిక్ అయితే ఎంటర్టైన్మెంట్ మామూలుగా ఉండదని చెప్పవచ్చు. ఇక సినిమా వివరాల్లోకి వెళితే.. చారి 111 చిత్రానికి టిజి కీర్తి కుమార్ దర్శకత్వం వహించారు. ఇందులో వెన్నెల కిషోర్ చారి అనే గూఢచారి పాత్రలో కనిపించనున్నాడు. ఇక నగరంలో నెలకొన్న గందరగోళం ఏమిటి? ఇక ఆ సమస్యల నుంచి చారి అతని టీమ్ ఎలా కాపాడింది అనే పాయింట్ తో సినిమా సరదాగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. బర్కత్ స్టూడియోస్ బ్యానర్‌పై అదితి సోని నిర్మించిన ఈ చిత్రానికి సైమన్ కె కింగ్ సంగీతం అందించారు. ఈ చిత్రంలో సంయుక్త విశ్వనాథన్ కథానాయిక. సినిమా విడుదలకు సిద్ధంగా ఉన్నందున మరిన్ని క్రేజీ అప్డేట్స్ త్వరలో విడుదల కానున్నాయి. ఇక గతంలో వెన్నెల కిషోర్ హీరోగా కొన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇక ఈసారి కాస్త భిన్నంగా స్పై కాన్సెప్ట్ తో తనదైన శైలిలో కామెడీ అందించేందుకు రెడీ అవుతున్నాడు. మరి ఈ రూట్లో ఏమైనా అతనికి సక్సెస్ వస్తుందో లేదో చూడాలి.





## కీర్తి సురేష్ పదేళ్ల ప్రస్థానం..!



మలయాళ భామ కీర్తి సురేష్ మొదటి సినిమా గీతాంజలి నవంబర్ 14,2013 న రిలీజైంది. అంతకుముందే చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసిన కీర్తి సురేష్ గీతాంజలి తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. మలయాళంతో పాటు తెలుగులో నేను శైలజ సినిమాతో తెరంగేట్రం చేసింది అమ్మడు. ఆ సినిమాతో తెలుగు యూత్ ఆడియన్స్ కు ఫేవరెట్ అయ్యింది కీర్తి సురేష్. తన మార్క్ సినిమాలతో కెరీర్ సాగిస్తున్న కీర్తికి నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో మహానటి ఛాన్స్ వచ్చింది. కీర్తి సురేష్ కెరీర్ లో ది బెస్ట్ మూవీ అంటే అది మహానటి అని కచ్చితంగా చెబుతారు. సావిత్రి జీవిత కథతో తెరకెక్కిన ఈ సినిమాలో కీర్తి సురేష్ చేసిన అభినయం ప్రేక్షక హృదయాలను టచ్ చేసింది. ఆ సినిమాతో కీర్తి సురేష్ కి నేషనల్ అవార్డు కూడా వచ్చిన విషయం తెలిసిందే. మహానటి తో కెరీర్ స్ట్రాంగ్ చేసుకున్న కీర్తి సురేష్ వరుస సినిమాలు చేసినా అవన్ని కూడా ఫ్లాప్ అయ్యాయి. పెంగ్విన్, మిస్ ఇండియా, గుడ్ లక్ సఖి, స్వామి స్క్వేర్, పందెం కోడి 2 ఇలా సినిమాలన్నీ కూడా ఆమెను నిరాశపరిచాయి. తన లుక్ విషయంలో మార్పులు తెచ్చుకోవాలని నిర్ణయించుకున్న కీర్తి స్లిమ్ గా మారి ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసింది. ఇక ఆరు ఏడు ఫ్లాపుల తర్వాత చిన్నా సినిమాతో పర్వాలేదు అనిపించిన కీర్తి సురేష్ మహేష్ తో నటించిన సర్కారు వారి పాటతో కమర్షియల్ హిట్ అందుకుంది. స్లిమ్ అవ్వడమే కాదు గ్లామర్ షో విషయంలో కూడా కాస్త ఓకే అన్నట్టుగా కనిపించిన కీర్తి సురేష్ స్కిన్ షోకి సై అనేస్తుంది. ఇక ఈ ఇయర్ దసరాలో వెన్నెల పాత్రలో మరోసారి తన సత్తా చాటింది కీర్తి సురేష్. మహానటి తర్వాత కీర్తి సురేష్ ప్రతిభ కనబరచిన సినిమా దసరా. అందుకే సినిమా హైలెట్స్ లో వెన్నెల పాత్ర గురించి కూడా చెప్పుకుంటారు.ప్రస్తుతం హొంబలే ప్రొడక్షన్స్ లో రఘు తాత సినిమా చేస్తున్న కీర్తి సురేష్ బాలీవుడ్ లో కూడా ఒక ఆఫర్ అందుకున్నట్టు తెలుస్తుంది. 10 ఏళ్ల సినీ ప్రస్థానం లో ప్రేక్షకుల మనసుల్లో మంచి నటిగా గుర్తింపు తెచ్చుకుంది కీర్తి సురేష్. ఇదే ఫాం కొనసాగుతూ ఆమె మరో రెండు దశాబ్దాల పాటు ప్రేక్షకులను అలరించేలా సినిమాలు తీయాలని ఆశిద్దాం. కీర్తి సినీ ప్రయాణం 10 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోషల్ మీడియాలో ఆమె నటించిన సినిమాలన్నిటినీ కలిపి ఒక ఫోటో షేర్ చేస్తున్నారు ఫ్యాన్స్. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## బేబీకి టాప్ లేపే రెమ్యునరేషన్..!



ఇంతకుముందు యూట్యూబ్ షార్ట్ ఫిలిమ్స్, వెబ్ సిరీస్ లో నటించి ప్రేక్షకులను దగ్గరైన వైష్ణవి చైతన్య సాయి రాజేష్ దర్శకత్వంలో తెరకెక్కిన బేబీ సినిమాతో సూపర్ హిట్ కొట్టేసింది. సినిమాలో వైష్ణవి తన పాత్రకు 100 పర్సెంట్ న్యాయం చేసింది. మొదటి సినిమాలోనే చాలా డెప్త్ ఉన్న పాత్రలో తన నటనతో మెప్పించింది వైష్ణవి. ఈ క్రమంలో ఆ హిట్ క్రేజ్ తోనే వరుస అవకాశాలు అందుకుంటుంది. ఇదే క్రమంలో స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు కూడా వైష్ణవితో సినిమా ఫిక్స్ చేసుకున్నట్టు తెలుస్తుంది. నూతన దర్శకుడు అరుణ్ భీమవరపు డైరెక్షన్ లో ఈ సినిమా వస్తుంది. సినిమాలో దిల్ రాజు ఇంటి హీరో ఆశిష్ నటిస్తుండగా ఫీమేల్ లీడ్ గా వైష్ణవిని సెలెక్ట్ చేసినట్టు తెలుస్తుంది. ఈ సినిమాలో వైష్ణవి నటించేందుకు గాను ఆమెకు భారీ రెమ్యునరేషన్ ఆఫర్ చేస్తున్నట్టు తెలుస్తుంది. బేబీ వైష్ణవి కి ఈ సినిమా కోసం దాదాపు 1 కోటి దాకా రెమ్యునరేషన్ ఆఫర్ ఇచ్చారని తెలుస్తుంది. తెలుగు అమ్మాయి హీరోయిన్ గా రాణించడం అనేది పెద్ద విషయం అంతేకాకుండా తోటి స్టార్ హీరోయిన్స్ లాగా కోట్ల కొద్దీ రెమ్యునరేషన్ తీసుకోవడం కూడా గొప్ప విషయమే. ఆ విషయంలో వైష్ణవి మళయాళ, ముంబై హీరోయిన్స్ కి ధీటుగా వస్తుంది. బేబీ క్రేజ్ తోనే వైష్ణవికి నాలుగైదు సినిమాల దాకా ఆఫర్లు వచ్చాయని తెలుస్తుంది. కెరీర్ లో మొదటి హిట్ తర్వాత అవకాశాలు రావడం కామనే కానీ ఆ ఛాన్స్ లతో కెరీర్ ని నిలబెట్టుకోవడం జరగాలి. అందుకే వైష్ణవి ఆచి తూచి అడుగులేస్తున్నట్టు తెలుస్తుంది. ఆశిష్ తో పాటుగా ఆనంద్ దేవరకొండ తో కూడా మరో సినిమా చేస్తుంది వైష్ణవి. ఆల్రెడీ హిట్ పెయిర్ కాబట్టి ఆ సినిమాకు నూవర్ బజ్ ఏర్పడుతుంది. ఇదే కాకుండా మరో రెండు సినిమాలు డిస్కషన్స్ లో ఉన్నాయి. తప్పకుండా మిగతా తెలుగు హీరోయిన్స్ లా కాకుండా కచ్చితంగా స్టార్ క్రేజ్ తెచ్చుకుంటుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఒక హీరోయిన్ కి రెమ్యునరేషన్ పెరిగింది అంటే ఆమె డిమాండ్ లో ఉన్నట్టే లెక్క. చాలా రోజుల తర్వాత తెలుగు హీరోయిన్ కోటి రెమ్యునరేషన్ తీసుకోవడం జరుగుతుంది. ఇదే ఊపు కొనసాగితే మాత్రం వైష్ణవి తెలుగులో అదరగొట్టబోతుందని తెలుస్తుంది. వరుస 3 సినిమాలతో బిజీగా ఉన్న వైష్ణవి ఈ 3 సినిమాలతో కూడా హిట్ పడితే మాత్రం తన కెరీర్ గ్రాఫ్ పై పైకి వెళ్లే ఛాన్స్ ఉంటుంది.



## ఆస్కార్ విన్నర్స్ తో "నా సామిరంగ" సందడి.!

ప్రస్తుతం మన టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున హీరోగా దర్శకుడు విజయ్ బిన్నీ కాంబినేషన్ లో తెరకెక్కిస్తున్న సాలిడ్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం "నా సామిరంగ" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా తెరకెక్కిస్తున్నారు. మరి ఈ చిత్రం కోసం ఫ్యాన్స్ కూడా మంచి ఎగ్జైటింగ్ గా ఎదురు చూస్తున్నారు.ఇక నాగ్ కెరీర్ లో 99వ సినిమాగా ఇది రాబోతుండగా చిత్రం నుంచి అయితే లేటెస్ట్ గా ఇంట్రెస్టింగ్ అప్డేట్ ని సాహిత్య రచయిత ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ అందించారు. తాను అలాగే సంగీత దర్శకుడు ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి ల కలిసి నాగ్ తో కలిసి ఉన్న పిక్ ని షేర్ చేసి తాము ఇప్పుడు పాటల సందడిలో బిజీగా ఉన్నట్టుగా ఇంట్రెస్టింగ్ అప్డేట్ అందించారు. ఇక ఈ సినిమా ఆల్బమ్ ఏ లెవెల్లో ఉంటుందో చూడాలి. మరి ఈ చిత్రం అన్ని పనులు కంప్లీట్ చేసుకొని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా అయితే విడుదల ప్లాన్ చేస్తున్నారు. అలాగే ఈ చిత్రాన్ని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ వారు నిర్మాణం వహిస్తున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.